జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 11, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## తెలంగాణ నూతన డీజీపీగా జితేందర్

హైదరాబాద్,మహానాడు: రాష్ట్ర డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను సీఎం రేవంత్ ఖరారు చేశారు. ప్రస్తుతం జితేందర్ హెూం శాఖ ముఖ్య కార్యదర్శి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పంజాబ్లోని జలంధర్ జన్మించిన ఆయన 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. వచ్చే ఏడాది సెప్టెంబరుతో ఆయన సర్వీస్ కాలం ముగుస్తోందికాగా తనను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డికి జితేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆమేరకు ఆయన సీఎం రేవంత్‌ను కలిశారు.

## జనంలో ఇంకా...

# జగన్ బ్రాండ్లు

- అవే బ్రాండ్లు.. అవే ధరలు
- పాలన మారినా మందుకొట్లలో అవే బ్రాండ్లు
- అప్పుడప్పుడు రెండు మూడు ప్రీమియం బ్రాండ్లు
- కొత్తగా మారింది డిజిటల్ పేమెంట్లే
- జగన్ జమానాలో క్యాష్ పేమెంట్లే
- గతంలో జే బ్రాండ్లపై రఘురామరాజు పోరాటం
- ప్రాణాంతకమంటూ లోక్‌సభలో ఆందోళన
- సర్కారు హెచ్చరికలను ఖాతరు చేయని రాజు
- ల్యాబొలేటరీ నుంచి జే బ్రాండ్లపై నాణ్యతా పరీక్షలు
- యమాడేంజర్ అని తేల్చిన ల్యాబ్ నివేదికలు
- దానిని అందిపుచ్చుకుని టీడీపీ సమరం
- జే బ్రాండ్లపై క్షేత్రస్థాయిలో నిరసనలు
- కొద్దిరోజులు హడావిడి చేసిన బీజేపీ చీఫ్ పురందేశ్వరి
- ఆ తర్వాత 'మౌన'పోరాటం
- జే బ్రాండ్ల కొనసాగింపుపై మందుబాబుల అసంతృప్తి
- అధికారం మారినా అవే బ్రాండ్లు కొనసాగడంపై సందేహాలు
- అధికారులు కుమ్మక్కయ్యారన్న అనుమానాలు
- ఇంకా 'రాజంపేట లిక్కర్ లాబీ' హవా సాగుతోందన్న సందేహాలు
- రాజకీయ వర్గాల్లో చర్చ

(మార్తి సుబ్రహ్మణ్యం)

బిడ్డ చచ్చినా పురిటి కంపు పోలేద న్నట్లు.. పాలన మారినా తమ గొంతులో అనే జగన్ బ్రాండ్లు నింపుకోవలసిన దుస్థితి పట్టిందని మందుబాబులు ఘొల్లుమంటున్నారు. గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే.. నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులోకి తీసుకువస్తామని, జే బ్రాండ్లకు పాతర వేస్తామని ఎన్డీయే కూటమి హామీ ఇచ్చింది. దానితో ఏపీలోని మందుబాబులంతా 'ఫుల్లు'గా కూటమికి ఓట్లు గుద్దేశారు. వైసీపీ ఓటమికి ప్రధాన కారణాల్లో అదొకటి అన్నది బహిరంగమే. ఆ విషయాన్ని ఓడిన వైసీపీ ఎమ్మెల్యేలే కుండబద్దలు కొట్టారు.



సీన్ కట్ చేస్తే.. కూటమి అధికారంలోకి వచ్చి నెలరోజులవుతున్నా.. ఇంకా ప్రభుత్వ మద్యం షాపుల్లో జగన్ బ్రాండ్లే అమ్ముతుండటం.. అప్పటి ధరలే కొనసాగిస్తుండటం, మందుబాబులకు అసంతృప్తినిస్తోంది. కాకపోతే జగన్ జమానాలో కేవలం నగదు అమ్మకాలే ఉండగా, ఇప్పుడు పేటీఎం ద్వారా అమ్మకాలు సాగుతున్నాయి. మిగిలినదంతా సేమ్ టు సేమ్. మిగతా.. 2లో



## పెట్టుబడులకు

# ఏపీ అత్యుత్తమం

- సీఎంతో పలు కంపెనీ ప్రతినిధుల భేటీ


అమరావతి, మహానాడు: పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో బీపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బీపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. చంద్రబాబు తన ఢిల్లీ పర్యటన సందర్భంలో కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై చర్చించారు. వాటికి కొనసాగిం ఓపుగా నేడు బీపీసీఎల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4-5 వేల మిగతా.. 2లో

# భూ సేకరణలో మానవీయ కోణం చూపండి

- రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి
- ఆర్ఆర్ఆర్ అంతటికీ ఒకే నెంబర్
- ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం
- ఎన్‌హెచ్‌ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు: జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో మిగతా.. 2లో



## ధర్మారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డిపై

# విజిలెన్స్ విచారణ

విజయవాడ,మహానాడు: టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, సమాచార శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. వైసిపి అధికార పత్రిక సాక్షికి కోట్ల రూపాయల్లో ప్రభుత్వ ప్రకటనలు దోచి పెట్టారని, ఐపాక్ కార్యకలాపాలకు సమాచార శాఖలో స్థానం కల్పించారని.. వైసీపీ ప్రకటనలు కూడా సమాచార శాఖలోనే తయారు చేయించారని ఆరోపణలు వచ్చాయి.

సాక్షిలో పనిచేసే ఉద్యోగులకు సమాచార శాఖ నుంచి జీతాలు చెల్లించారని, ఈ మొత్తం వ్యవహారంలో క్విడ్ ప్రో కో ఉందని ప్రభుత్వం భావిస్తోంది. పైగా కొన్ని జర్నలిస్టు సంఘాలు నాయకులు కూడా సమా చార శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డిపై, ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి వందల కోట్ల రూపాయలు ప్రకటన రూపంలో కట్టబెట్టారని, వైసీపీ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం.. మిగిలిన పెద్ద చానళ్లకు పత్రికలకు పత్రికలో ఇవ్వకుండా, అడ్డుకున్నారన్నది వారి ఆరోపణ. మిగతా.. 2లో

# టీటీడీ జేఈఓగా వెంకన్న చౌదరి?

- కేంద్ర సర్వీసు నుంచి రిలీవ్
- ఈ వారంలో ఉత్తర్వులు
- టీవీ5 నాయుడుకు ఛైర్మన్‌గా ప్రచారం
- వెంకన్నచౌదరి రాకతో సందిగ్ధం
- ఒకే కులానికి రెండు పోస్టులిస్తారా?

(అన్వేష్)

అమరావతి: టీటీడీ జేఈఓగా ఐఆర్ఎస్ అధికారి వెంకన్న(వెంకయ్య) చౌదరి నియమితులు కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్ర



సర్వీసులో ఉన్న ఆయన, రిలీవ్ అయినట్లు సమాచారం. ఈవారంలోనే ఆయనను జేఈఓగా నియమిస్తూ ఉత్తర్వు వెలవడవచ్చని చెబుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో వెంకన్న చౌదరి, ఏపీకి డెప్యుటేషన్‌పై వచ్చిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా టీటీడీ ఛైర్మన్‌గా, టీవీ5 ఛైర్మన్ నాయుడును నియమిస్తారన్న ప్రచారం అటు పార్టీ మిగతా.. 2లో

## రాష్ట్ర వనరులు, సంపదను

# ప్రజలకే పంచుతాం

- ప్రతి పైసలు న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా పంపిణీ చేయడమే మా ప్రభుత్వ ఉద్దేశం
- రైతు భరోసాపై విధివిధానాలు రూపొందించడానికే ప్రజాభిప్రాయ సేకరణ
- పది జిల్లాల రైతుల నుంచి వచ్చిన అభిప్రాయాలను చట్టసభలో పెట్టి చర్చిస్తాం
- చట్టసభలు చర్చ జరిగిన తర్వాత రైతు భరోసాపై విధివిధానాల రూపకల్పన
- ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వెల్లడించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సమావేశానికి హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




ఖమ్మం,మహానాడు: రాష్ట్ర వనరులు, సంపదను న్యాయంగా ధర్మబద్ధంగా ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.



పంద్రాగస్టు నుంచి ఎన్టీఆర్ క్యాంటీన్లు?

3లో



అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కుల అభివృద్ధి

3లో



తిరుమలలో మరో కొత్తమోసం

3లో



గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డులు, పెన్షన్‌లు పునరుద్ధరించండి!

5లో



ప్రజలు ఛీ కొట్టినా.. హత్యా రాజకీయాలను వీడని వైసీపీ

6లో



రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరిస్తాం..

6లో



ప్రతి నీటి బొట్టును ఒడిసి పడతాం...

7లో



కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయండి

7లో

2
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 11, జులై 2024





# జనంలో ఇంకా... జగన్ బ్రాండ్లు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రస్తుతం ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ప్రీమియం బ్రాండ్లు దొరకడం లేదు. విజయవాడ, విశాఖ, గుంటూరు వంటి నగరాల్లో మాత్రం మాన్షన్‌హౌస్, బ్లండర్స్‌ప్రైడ్‌తో పాటు.. కింగ్‌ఫిషర్ బీర్లు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు చెబుతున్నారు.

మందుబాబులు ఎక్కువగా మాన్షన్‌హౌస్, మార్ఫియస్, మాక్‌డోవల్స్, బ్లెండర్స్‌ప్రైడ్, రాయల్‌స్టాగ్, రాయల్‌చాలెంజ్ బ్రాండ్లు కోరకుంటారు. ఇక టీచర్స్, 100 పైపర్స్, రెడ్‌లేబుల్, బ్లాక్ అండ్ వైట్ బ్రాండ్లు ఎగువ మధ్యతరగతి-ఆపై స్థాయి వర్గాలు కోరుకుంటారు. ప్రభుత్వం మారితే ఆ బ్రాండుయల వస్తాయని మందుబాబులు ఆశించారు. కానీ అది నేటికీ నెరవేరకపోవడం వారిని అసంతృప్తికి గురిచేసింది.

చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ప్రతి వైన్ షాపు, బార్ అండ్ రెస్టారెంట్లలో ఇవి విరివిరిగా దొరికేవి. అప్పట్లో తెలంగాణ రాష్ట్రం ధరలతోనే అవి సమానంగా ఉండేవి. చీప్ లిక్కరు కూడా పేదవాడికి అందుబాటు ధరల్లోనే ఉండేవి. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆయన పార్టీకి చెందిన ఓ యువ ఎంపీ, చెన్నైలో ఉండే జగన్ సోదరుడు కలసి రాష్ట్రంలోని ప్రధాన డిస్టలరీస్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఈ 'రాజంపేట లాబీ'.. అందులోనే తమకు ఇష్టమైన బ్రాండ్లు తయారుచేసి, విస్కీ-బ్రాందీ అమ్మేవారు. అందుకు



అప్పటి కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి కూడా ఇతోధికంగా సాయం చేశారన్న విమర్శలొచ్చాయి.

వారి బ్రాండ్లను మాత్రమే.. ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో అమ్మేలా ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా, జగన్ అండ్ కో వేల కోట్లకు పడగలెత్తిందని స్వయంగా టీడీపీ నేతలే ప్రెస్ మీట్లు పెట్టి ఆరోపించారు. ఇప్పటి టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా-టీడీపీ అధికార ప్రతినిధి ఆనం రమణారెడ్డి అయితే, జే బ్రాండ్లు ప్రెస్‌మీట్‌లో ప్రదర్శనకు పెట్టి, ఎవరి వాటా ఎంతో వెల్లడించారు. ఇక టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి , లిక్కర్ స్కాం సూత్రధారుల పేర్లు బయటపెట్టారు.

స్వయంగా పార్టీ అధినేత చంద్రబాబు సైతం నాణ్యతలేని జే బ్రాండ్లతో వందలాదిమంది చనిపోతున్నారని, ప్రాణాంతకమైన రసాయనాలు కలిపి తయారుచేస్తున్న జేబ్రాండ్లను తాగవద్దని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు కూడా జే బ్రాండ్లతో మరణించిన వారి జాబితాను విడుదల చేసింది.

ఆ తర్వాత పురందీశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలిగా వచ్చిన తర్వాత కొద్దిరోజులు ప్రభుత్వ వైన్‌షాపుల వద్ద ఆందోళనలు చేశారు. బాటిళ్లు పగలకొట్టారు. షాపులో ఉన్న స్టాకుకు, జరిపిన అమ్మకాలకు తేడా గుర్తించిన పురందేశ్వరి ఆందోళన రాజంపేట లిక్కర్ లాబీని కలవరపెట్టింది. ఆ తర్వాత ఎందుకో మళ్లీ పురందేశ్వరి ఆ ఉద్యమం జోలికి వెళ్లలేదు. బహుశా ఇప్పటికీ ప్రభుత్వ వైన్‌షాపుల్లో.. అవే జే బ్రాండ్లు అమ్ముతున్న విషయం, ఆమెకు తెలియకపోవడమే ఆశ్చర్యం.

అసలు తొలుత ఈ జే బ్రాండ్ల దందా, వాటి వెనక జరుగుతున్న అవినీతి కుట్రను ప్రపంచానికి వెల్లడించింది నాటి వైసీపీ రెబెల్ ఎంపి రఘురామకృష్ణంరాజు. జగన్‌పై పోరాట క్రమంలో ఆయన జే బ్రాండ్ల కథను పార్లమెంటులో కూడా వినిపించారు. డిజిటల్ పేమెంట్లు లేకుండా నగదు తీసుకుని చేస్తున్న ఈ వ్యాపారంలో వస్తున్న డబ్బంతా.. తాడేపల్లి ప్యాలెస్‌కు పోతోందని సంచలన ఆరోపణలు చేశారు. దానిపై ఈడీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో మద్యం తయారుచేసే కంపెనీలను బల వంతంగా స్వాధీనం చేసుకున్న జగన్ బ్యాచ్.. అప్పటి అధికారి వాసుదేవరెడ్డి సాయంతో వేలకోట్లు సంపాదిస్తోందని, అందుకే వాసుదేవరెడ్డిని ఏరికోరి తీసుకువచ్చి అక్కడ నియమించా రంటూ, రఘురామరాజు చేసిన ఆరోపణలు పెను దుమారం రేపింది.

అక్కడితో ఆగని రఘురామరాజు.. చెన్నైలోని ఓ ల్యాబ్‌కు జే బ్రాండ్లను పరీక్ష కోసం పంపించారు. ఆ ల్యాబ్‌లో జే బ్రాండ్లు తాగితే వచ్చే అనర్ధాలు వెల్లడయింది. అవి ప్రాణాంతకమైన రసాయనాలతో తయారుచేస్తున్నారని, అవి తాగితే ప్రాణాలు త్వరగా పోతాయని నివేదిక ఇచ్చింది.

దానితో కలవరపడ్డ మందుబాబులు, ప్రాణభయంతో కొంతకాలం జే బ్రాండ్లు తాగడం మానేశారు. దానికి కారణం గ్రహించిన జగన్ సర్కారు.. ప్రభుత్వ షాపుల్లో దొరికే మద్యం నాణ్యమైనవేనని, వాటితో ఎలాంటి ప్రాణహాని లేదని ఒక ప్రకటన విడుదల చేసింది. జే బ్రాండ్లపై కథనాలు రాసిన మీడియాపై విరుచుకుపడింది.

అలాంటి ఆరోపణలు చేసేవారిపై.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చేసిన వాసుదేవరెడ్డి హెచ్చరికను, నాటి ఎంపి రఘురామకృష్ణంరాజు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దమ్ముంటే తనపై చర్య తీసుకోవాలని సవాల్ చేసినా, వాసుదేవరెడ్డి నుంచి జవాబు లేకపోవడం ప్రస్తావనార్హం.

రఘురామకృష్ణంరాజు ఆరోపణలను అందిపుచ్చుకున్న టీడీపీ.. జే బ్రాండ్లపై విరుచుకుపడింది. రాష్ట్ర అధ్యక్షుడు నుంచి గ్రామ అధ్యక్షుడు వరకూ, జే బ్రాండ్లతో వస్తున్న నష్టం గురించి హోరెత్తించారు. అందుకు తగినట్లే జే బ్రాండ్లు తాగిన వేలాదిమంది అనారోగ్యం పాలయ్యారు. త్వరగా మెదడు, గుండె, లివర్, శ్వాసకోశవ్యాధులతో వేలాదిమంది మంచం పట్టిన వైన ం మీడియాలో ప్రముఖంగా రావడం.. పేద ప్రజల కుటుంబాలను కలవరపరచించింది.

అసలే ఎక్కువ ధరకు అమ్ముతున్న జే బ్రాండ్లు, కుటుంబాలను కూడా మింగేస్తున్నాయంటూ మహిళలు కన్నెర్ర చేశారు. నిజానికి అంతకుముందు బాబు సర్కారులో.. లిక్కర్, చీప్ లిక్కరు ధరలు సామాన్యుడికి అందుబాటులోనే ఉండేవి. దానితో రోజువారీ సంపాదనపై ఆధారపడే వారు, తమ ఆదాయాన్ని కొంత మద్యానికి కేటాయించి, మిగిలి డబ్బును ఇంట్లో ఇచ్చేవారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత వైన్ షాపులు రద్దు చేసి, ఎక్కువ ధరలతో ప్రభుత్వ మద్యం దుకాణాల సంస్కృతికి తెరలేపారు. దానితో పేదవాడి సంపాదన మొత్తం జేబ్రాండ్ల ముఠా జేబుల్లోకి వెళ్లేది.

జే గ్యాంగ్ తయారుచేసిన జే బ్రాండ్ల అమ్మకాలతో, వేలకోట్లకు పడగలెత్తారన్న విమర్శలతోపాటు... నేరుగా నగదు అమ్మకాల ద్వారా వచ్చే డబ్బు, నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లేదన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. క్వార్టర్ బాటిల్ చొప్పున, కమిషన్ ఠంచనుగా ప్యాలెస్‌కు చేరేందంటున్నారు.

'దేశం మొత్తం మీద మోదీగారి డిజిటల్ విప్లవం విజయవంతంగా నడుస్తుంటే, మా ఏపీలో గవర్నమెంటు లిక్కర్‌షాపుల్లో మాత్రం, నగదు అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ డబ్బు నేరుగా మా ప్రభుత్వంలో ఉన్న వారికే వెళుతోంది. ఆ డబ్బు ఎక్కడికి వెళుతోందో ఈడీ విచారణ జరపాలి. ఈ అమ్మకాలతోపాటు, ప్రాణాంతకమైన లిక్కరును పరీక్షించి, వాటిని నిషేధించాలని' నాటి ఎంపి రఘురామకృష్ణంరాజు లోక్‌సభలో గళమెత్తారు. దానితో ఒక బృందాన్ని రాష్ట్రానికి పరిశీలనకు పంపగా.. వారిని కూడా నాటి జగన్ సర్కారు మేనేజ్ చేసి, అనుకూల నివేదికలు ఇప్పించుకుందన్న ఆరోపణలు వెలువడిన విషయం తెలిసిందే.

కాగా కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినా.. ఇంకా జే బ్రాండ్ల అమ్మకాల కొనసాగుతున్న వైనంపై, వివిధ వర్గాల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎంతపెద్దవారినైనా మేనేజ్‌చేసే పవర్‌ఫుల్ రాజంపేట లిక్కర్-శాండ్-మైన్ లాబీ కూటమి.. అధికారులను కూడా మేనేజ్ చేసి ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ ప్రకారంగా కొత్త లిక్కర్ పాలసీ వచ్చే వరకూ.. అంటే సెప్టెంబర్ వరకూ జే బ్రాండ్లనే కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయన్న ప్రచారం జరుగుతోంది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. మరో ఆరునెలల వరకూ ఏపీలో మందుబాబులకు, జగన్ బ్రాండ్లే దిక్కయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే, మరోనెలలకు సరి పడా స్టాకును డిస్టలరీలు, బేవరేజస్ కార్పొరేషన్‌కు సమకూర్చి నట్లు చెబుతున్నారు. ఆ స్టాకు అయిపోయిన తర్వాత, ప్రభుత్వం తీసుకునే నిర్ణయం బట్టి ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి అవకాశం ఉంది.

ఇప్పటికే దానికి సంబంధించి 'రాజంపేట లాబీ'.. తన పైరవీ కసరత్తును ముమ్మరం చేసి, కాగల కార్యం తీర్చే గంధర్వుల ద్వారా.. 'అట్నుంచి నరుక్కువచ్చే' ప్రయత్నం చేస్తోందని అటు కూటమి నేతల్లోనూ అనుమానాలు వ్యక్తమవు తోంది. ఏదేమైనా.. అధికారం మారి నెలరోజులవుతున్నా ఇంకా జగన్ బ్రాండ్లే జనంలో ఉండటంపై ప్రధానంగా కూటమి కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

మరోవైపు జగన్ బ్రాండ్లు తాగుతున్న మందుబాబులపై ధరల భారం కూడా ఇంకా కొనసాగడం అసంతృప్తికి గురిచేస్తోంది. ఎన్నికల ముందు మద్యం ధరలు తగ్గించి, నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకువస్తామని కూటమి హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకూ జగన్ పెంచిన ధరలు గూడా తగ్గించ కపోవడంపై మందుబాబులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# పెట్టుబడులకు ఏపీ అత్యుత్తమం

(మొదటిపేజీ తరువాయి..)

ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అససరమైన భూములు కేటాయిస్తామని... 90 రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి ప్రణాళికతో రావాలని కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు. అక్టోబర్ నాటికి ఫీజిబిలిటీ రిపోర్ట్ తో వస్తామని బీపీసీఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు.



అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతో చంద్రబాబు సమా వేశం అయ్యారు. విన్ ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలో పేరున్న సంస్థ. ఈ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ తో పాటు సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టు బడు లకు ఉన్న అవకాశాలను సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరిం చారు. ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పాలని చంద్రబాబు వారిని కోరారు. ప్లాంట్ కు అవసరమైన భూమి, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహకరిస్తామని, పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. అంతకు ముందు బీపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి విందు ఇచ్చారు.

# భూ సేకరణలో మానవీయ కోణం చూపండి

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వ హించారు.

ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు.

కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వురుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్‌ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిం చారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటం కాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు.

స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నం దున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్‌ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్ పూర్-విజయ వాడ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామా లున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్‌లు నిర్మిం చాలని ఎన్ హెచ్‌ఏఐ అధికారులను కోరారు.

ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్‌ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్ హెచ్‌ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

### సమన్వయంతో ముందుకు సాగండి

ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటి లిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్‌ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారు లకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు.

### రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్‌ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు.

సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీఎంవో అధికారులు మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్‌ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహ బూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ జేఈఓగా వెంకన్న చౌదరి?

(మొదటిపేజీ తరువాయి..)

వర్గాలు, ఇటు సోషల్‌మీడియాలో విస్తృతంగా వినిపిస్తోంది. అయితే అదే కమ్మ సామాజికవర్గానికి చెందిన వెంకన్న చౌదరిని జేఈఓగా నియమించి, మళ్లీ చైర్మన్‌గా అదే సామాజికవర్గానికి చెందిన నాయుడును చైర్మన్‌గా నియమిస్తారా? అన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.

దీనిపై సీఎం చంద్రబాబునాయుడు ఏం నిర్ణయం తీసు కుంటారో చూడాలి.

# ధర్మారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డిపై విజిలెన్స్ విచారణ

(మొదటిపేజీ తరువాయి..)

ప్రధానంగా తిరుపతికి చెందిన ఒక జర్నలిస్టు నాయకుడు చేసిన ఆరోపణలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని, విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఇక టీటీడీ ఈవోగా పనిచేసిన ధర్మారెడ్డి హయాంలో జరిగిన అక్ర మాలను విచారించేందుకు, ప్రభుత్వం విజిలెన్సును రంగంలోకి దించింది. అందులో భాగంగా ధర్మారెడ్డి హయాంలో వివిధ పనులకు కేటాయించిన నిధులు, వివిఐపి టికెట్ల కేటాయింపులో జరిగిన అవకతవకలు, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారించబోతోంది.

ముఖ్యంగా శ్రీవాణి ట్రస్ట్ పేరిట జరిగిన అవకతవకలపై విజిలెన్స్ దృష్టి సారించింది. ఆ నిధులు ఎటు మళ్ళించారు అన్న కోణంలో విచారణ జరపనుంది.

మరోవైపు తిరుమలలో 10 కాటేజీలకు అనుమతి ఇచ్చిన ధర్మారెడ్డి.. వాటిపైన పెంట హౌసులు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వడంపై విచారణ జరపనుంది. పైన నిబంధనలకు విరుద్ధంగానిర్మించిన పెంట్ హౌస్ లపై టిటిడి నియంత్రణ ఉండదు. ఆ విధంగా ప్రైవేటు పారిశ్రామికవేత్తలకు, వ్యాపార స్తులకు అవకాశం కల్పించిన ధర్మారెడ్డి పై, విజిలెన్స్ విచారణకు సిద్ధమవుతోంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 11, జులై 2024

## అంతర్జాతీయ ప్రమాణాలతో
# జూ పార్కుల అభివృద్ధి

- పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన
- అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి
- కొత్త జూ పార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి
- జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయండి
- కార్పొరేట్ సంస్థలను ఆకర్షించేందుకు ఉప ముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) కార్యక్రమం
- జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి , అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్



మంగళగిరి,మహానాడు:

రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూపార్కులకు ఎక్కువ మంది పర్యటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూ పార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను పవన్ కళ్యాణ్‌కి అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూ పార్కులు, పర్యావరణహిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని, పర్యావరణహిత కార్యక్రమాలతో పర్యటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. జూ పార్కుల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిధులు సమకూర్చడం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవడం వంటి అంశాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పోరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో జూ పార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవడం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవడం వంటి కార్యచరణలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శనశాలల అభివృద్ధిలో పాలుపంచుకొనేలా చేసేందుకు ఉపముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారిగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేద్దామని చెప్పారు. సమావేశంలో అటవీశాఖ పీసీసీఎఫ్ (హెచ్.ఒ.ఎఫ్.ఎఫ్.) చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ కె. కన్నబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతి ప్రియ పాండే, శరవణన్, డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, శ్రీకాంత నాథ రెడ్డి, సి.సెల్వం, మంగమ్మ, ఎన్.నాగరాణి, ఎస్వీ యూనివర్శిటీ వెటరినరీ డిపార్ట్మెంట్ డీన్ డాక్టర్ కె.వీర బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు నుంచి ఎన్టీఆర్ క్యాంటీన్లు?

అమరావతి,మహానాడు:

ఆగస్టు 15న అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం కాబట్టి.. ఆరోజు కొన్ని క్యాంటీన్లను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చే విషయాన్ని పరిశీలిస్తోంది. అయితే అధికారికంగా ప్రకటన మాత్రం రావాల్సి ఉంది.

తొలి దశలో 183 క్యాంటీన్లు ప్రారంభించాలని టార్గెట్‌గా పెట్టుకుంది.. ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన క్యాంటీన్ భవనాలను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేసే పనిలో ఉన్నారు అధికారులు. దీనికి సంబంధించిన టెండర్లు పిలిచి పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

గతంలో ప్రారంభించిన 183 క్యాంటీన్లను రూ.20 కోట్లతో మరమ్మతులు చేస్తున్నారు. అలాగే క్యాంటీన్లలో ఐవోటీ డివైజ్‌ల ఏర్పాటు చేయడంతో పాటుగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కోసం రూ.7 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా 20 క్యాంటీన్లకు కొత్త భవనాల నిర్మాణం, పాత పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం మరో రూ.65 కోట్లను కూడా విడుదల చేశారు.



# పత్రికా స్వేచ్ఛపై దాడి
## ఎ.పి.యు.డబ్ల్యూ.జే.ఖండన!

అమరావతి, మహానాడు:

విశాఖపట్టణం లోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై విద్యార్థి సంఘం కార్యకర్తలు చేసిన దాడిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ల ఖండించింది. ఆమేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు ,ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఎ.పి.ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ బుధవారం మీడియా ప్రకటన విడుదల చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అంశంపై కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తకు నిరసనగా తెలుగునాడు విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు కొందరు విశాఖలోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై రాళ్లు విసిరి, సంస్థ బోర్డును తగలబెట్టడం దిగ్భ్రాంతి కలిగించిందని, దీన్ని పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణిస్తున్నామని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏ.పి.యు.డబ్ల్యూ.జే. నేతలు ఆప్రకటనలో తెలిపారు.

దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని యూనియన్ అధికార యంత్రాంగాన్ని కోరింది. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా తమ కార్యకర్తలను అదుపుచేయాలని విద్యార్థిసంఘం రాష్ట్ర నాయకులకు యూనియన్ విజ్ఞప్తి చేసింది.

# అందరూ కలిసికట్టుగా పని చేస్తే బాపట్ల జిల్లా అభివృద్ధి సాధ్యం

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

బాపట్ల,మహానాడు:

నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. తొలుత అధికారుల నుంచి ప్రజా ప్రతినిధులకు ఘన స్వాగతం లభించింది. అధికారులంతా ప్రజా ప్రతినిధులకు పరిచయం చేసుకున్నారు. అనంతరం జల వనరులు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల పనితీరుపై సమీక్ష జరిగింది.

అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి రవికుమార్ కోరారు. పరిపాలనలో సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం పనిచేస్తున్నారని చెప్పారు. అత్యవసరమైన పనులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు చూడాలని, పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లు తక్షణమే ఇవ్వాలన్నారు. తాగునీటి కొరత ఉన్నందున పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి తాగునీరు విడుదలైతే నీటి చౌర్యం జరగకుండా అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 90 వేల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందించే గుండ్లకమ్మ నదిపై మల్లవరం డ్యాం గేట్లు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. డ్యాంలో మత్స్య సంపదపై ఆధారపడి వేట సాగిస్తున్న రెండువేల మంది వీధిన పడ్డారని చెప్పారు. వర్షాలకు వరద నీరు వచ్చేలోగా గేట్లు ఏర్పాటు చేసి గుండ్లకమ్మకు పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. బాపట్ల జిల్లాలో గనులు, ఆక్వా, టెక్స్ టైల్స్ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తూ... నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

నిర్వీర్యం అవుతున్న వ్యవస్థలను జీవంతో నింపడానికి యంత్రాంగం కలిసి పనిచేయాలని మంత్రి రవికుమార్ చెప్పారు. ఇసుక సమస్య లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ విధానం పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం, దర్శి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కింద జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు అరికట్టాలని కోరారు. తాగునీటి చెరువులలో అక్రమంగా ఇసుక తవ్వకాలతో ప్రమాదం పొంచి ఉందని తెలిసినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పబ్లిక్ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కాల్వల కట్టలు దెబ్బతింటుంటే అధికారులు పట్టించుకోలేదని, తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. గుండ్లకమ్మ నది, సింగరకొండ చెరువులో బినామి వేటగాళ్లను నియంత్రించాలన్నారు. సిపిడబ్ల్యు స్కీములు అధ్వానంగా ఉన్నాయని, గుత్తేదారులకు కోసం టెండర్లు పిలిచి పనులు చేపించే విధానం మానుకోవాలని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో ఒక్క స్కీము సరిగా పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో ఫిల్టర్లు మార్చకపోవడంతో నీరు శుద్ధి కావడం లేదని, నాణ్యతలేక కలుషిత నీరు వస్తుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ ప్రక్రియ తొలిరోజు 97% పురోగతి సాధించిందన్నారు.

బాపట్ల జిల్లా ప్రజలకు సుపరిపాలన అందించేలా జిల్లా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా బాపట్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నిజాంపట్నంలోని ఆక్వా పార్క్ నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా రంగం మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదల గాకముందే తూటి కాడ, పూడిక తీత, కాల్వల గట్లు బలోపేతం, మరమ్మత్తు పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. కాల్వలపై సరిగా గేట్లు లేవని, లస్కర్లు లేని విషయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. తాగునీటి




చెరువులలో పనులు ముందస్తు ప్రణాళికతో తొలగించాలన్నారు. తాగునీటి చెరువులలో పనులు ముందస్తు ప్రణాళికతో తొలగించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు కింద స్థాయి వరకు తీసుకువెళ్లాలన్నారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలులోకి తెచ్చారని ప్రశంసించారు. పింఛన్‌లు రూ.4 వేలకు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెనువెంటనే రద్దు చేసినట్లు వివరించారు. త్వరలో ప్రజలందరికీ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. పేదవాడు కడుపునిండా తినటానికి ఆగస్ట్ నెలలో 183 అన్నా క్యాంటీలను ప్రారంభిస్తున్నాం, మండల స్థాయిలోనూ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. యువతకు మంచి భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ సెన్సెస్ ను చేపట్టబోతున్నామని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తొలగించాలని, గ్రీవెన్స్ సెల్ లో వచ్చిన అర్జీలకు అధికారులు స్పందించి తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ఇందుకోసం అధికారులంతా టీం వర్క్ చేస్తే మంచి ఫలితం వస్తుందన్నారు. వైద్యశాఖపై ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజల కోసం అందరికీ అందుబాటులో ఉంటాం, ఏ సమస్యలున్నా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని సమస్యలన్నిటిని ఆరోగ్యకరమైన వాతావరణంలో పరిష్కరించుకుందామని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించి




ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. లోటు పూడ్చుకునేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు కల్పిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రాథమిక విద్యా, వైద్య, పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఆ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్న నేపథ్యంలో బాపట్ల అభివృద్ధి లోకి వస్తుందన్నారు.

వ్యవసాయం, ఆక్వా రంగాలపై ఆధారపడిన బాపట్ల జిల్లాను అగ్రగామిగా తీసుకు వెళ్లడానికి అధికారులు, ప్రజాప్రతినిధులంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15.86 లక్షల జనాభా కలిగిన బాపట్లకు పారిశ్రామిక, పర్యాటక రంగాలలో అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. కృష్ణ, గుండ్లకమ్మ నది జలాలపై బాపట్ల ఆధారపడి ఉందన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం జల వనరులు తక్కువగా ఉండడంతో పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీటి విడుదలకు ఎదురుచూస్తున్నామన్నారు. 29.84 టీఎంసీల నీరు అవసరమని ప్రభుత్వానికి నివేదించామన్నారు. కాల్వల మరమ్మతుల కొరకు 126 పనులకు రూ.10.2 కోట్ల నిధులతో ప్రతిపాదనలు పంపమన్నారు. కాల్వలలో తూటికాడ, పూడిక తీత పనులు చేపడతామన్నారు. ఎన్నికల కొరకు వచ్చాం, తిరిగి వెళ్ళిపోతామనే ఉద్దేశంతో పనిచేయకపోతే కుదరదని అధికారులను హెచ్చరించారు. మంచినీటి ట్యాంకులలో నీటిమట్టం తగ్గిందని, పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదలైతే అన్నిటిలో నింపుతామన్నారు. ఇందుకోసం ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యసాధనకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. బాపట్ల జిల్లాలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సమస్య పూర్తిగా అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఉక్కు పాదం మోపామన్నారు. ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నామన్నారు. బాపట్ల చీరాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

బాపట్ల జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చెప్పారు. ప్రభుత్వానికి అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థను సక్రమంగా నడిపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారదర్శకత పాటించాలని, చిత్తశుద్ధితో పనిచేస్తే జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. పల్లెకోన, రాజోలులో అడ్డగోలుగా ఆక్వా చెరువులు తవ్వారని, ఫార్మింగ్ సంఘాల పేరుతో రుణాలు దోచుకున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. తక్షణమే విచారించాలన్నారు. కొల్లూరులో ఇటుక రాయి బట్టీల కొరకు జరుగుతున్న అక్రమ తవ్వకాలను అరికట్టాలన్నారు. కొల్లూరులో వ్యవసాయంపై ఆధారపడిన బాపట్లలో సాగు నీటి కాలువలు అధ్వానంగా ఉన్నాయన్నారు. మరమ్మతు పనులలో గుత్తేదారులు అధిక ధరలు వేసి దోచుకోవాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల కోసం వచ్చామంటూ సక్రమంగా పనిచేయకుండా ఉదాసీనంగా అధికారులు ఉండడం మంచి పద్ధతి కాదన్నారు. మండల స్థాయిలో అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు.

అధికారులంతా బాధ్యతతో పనిచేయండి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. జిల్లా అభివృద్ధిలో అధికారులంతా భాగ స్వామ్యం కావాలని, స్ఫూర్తితో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని గుర్తించి లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, అప్పుడే ప్రజలు సంతోషిస్తారన్నారు. రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. కృష్ణ పశ్చిమ డెల్టా, సాగర్ కాల్వలని నిర్వహణ పర్యవేక్షణ లేక పూడకతీత పెరిగి, కాల్వ గట్లు దెబ్బతిన్నాయన్నారు. కాల్వపై గేట్లు, లస్కర్లు లేక అధ్వానంగా ఉన్నాయన్నారు. వర్షాకాలంలో మిర్చి పంటను కాపాడుకోవడానికి రైతులకు టార్పాలిన్ పట్టలు ఇప్పించాలన్నారు. బిందు తుంపర సేద్యానికి సంబంధించిన పథకాలలో లక్ష్యాలు మరింత పెంచి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జల వనరులను సంరక్షించాలన్నారు.

బాపట్లను అత్యుత్తమ జిల్లాగా అభివృద్ధి చేయడానికి అధికారులంతా సహకరించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలకు అంతామంచి జరుగుతుందన్నారు. యువత గంజాయికి బానిస గాకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సమస్యపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికమై మృతి చెందుతున్నారని, ప్రమాదాలు, మరణాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. కృపా నగర్, దేవాయిపేట ప్రాంతంలో కాలువలు ఆక్రమణకు గురైందని మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో బోట్లు నిలుపుకొని పరిస్థితి లేదని, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. బాపట్లలోని పలు ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాలు అరికట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వర రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

4

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 11, జులై 2024




## పురుషుడిగా మారిన లేడీ ఐఆర్ఎస్ ఆఫీసర్



**హైదరాబాద్,మహానాడు:**
భారతదేశ చరిత్రలో మొదటిసారిగా ఓ లేడీ ఐఆర్ఎస్ ఆఫీసర్ తన జెండర్ మార్చుకుని లేడీ నుంచి పురుషుడిగా మారాడు. తన జెండర్ తో పాటు పేరును కూడా మార్చాలని ఐఆర్ఎస్ ఆఫీసర్ అయిన అనసూయ కేంద్ర ప్రభుత్వానికి అప్పీల్ చేసుకుంది. కాగా కేంద్రం రూల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి ఆతని జెండర్ తో పాటు పేరు ను అను కతిర్ సూర్యగా, పురుషుడిగా మారుస్తు ఆమోదం తెలిపింది.

దీంతో సివిల్ సర్వీసెస్ చరిత్రలో అధికారికంగా జెండర్ మార్చడం ఇదే తొలిసారి కావడం విశేషం. అనసూయ నుంచి అను కతిర్ మారిన ఆయన ప్రస్తుతం హైదరాబాద్ లోని సెంట్రల్ ఎక్సైజ్ సర్వీస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్లో జాయింట్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## తిరుమలలో మరో కొత్తమోసం

**తిరుమల,మహానాడు:**
తిరుమలలో మరో కొత్త మోసం వెలుగు చూసింది. భక్తుల ఆధార్ కార్డులతో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డును మోసం చేస్తున్న



ఇద్దరు దళారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భక్తుల ఆధార్ కార్డుల సాయంతో గదులు తీసుకుంటూ టీటీడీని మోసం చేస్తున్నట్లు గుర్తించారు.

ఈ రకంగా రెండు నెలల్లో 45 గదులు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా తరుచుగా గదులు తీసుకుంటున్న వైనాన్ని గుర్తించిన టీటీడీ సిబ్బంది.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇద్దరు దళారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కృష్ణా జిల్లాకు చెందిన నాగ బ్రహ్మచారి, వరంగల్‌కు చెందిన వెంకటేశ్వరరావుగా గుర్తించారు.

ఇద్దరు నిందితుల మీద కేసు నమోదు చేసిన తిరుమల పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు ఇద్దరూ విలాసాలకు అలవాటు పడి తిరుమలకు వచ్చే భక్తులను మోసం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆధార్ కార్డులు వేరే ఎవరైనా వీరికి ఇచ్చి సహకరిస్తున్నారా లేదా ఫేక్ ఆధార్ కార్డుల సాయంతో గదులు తీసుకుంటున్నారా అనేది తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

ఆధార్ కార్డుల సాయంతో తిరుమలలో రూ50, రూ. 100ల గదులు అద్దెకు తీసుకుంటున్న నిందితులు.. ఆ తర్వాత ఆ గదులను రూ. 1000ల అద్దెకు ఇస్తున్నట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. ఇలా వచ్చిన సొమ్మును వ్యసనాలకు ఉపయోగిస్తున్నట్లు తిరుమల పోలీసులు తెలిపారు. ఈ దళారీ వ్యవస్థపై సమగ్ర దర్యాప్తు చేపడుతామని, టీటీడీ విజిలెన్స్ విభాగంతో కలిసి దీనిపై నిఘాపెట్టి దళారులను పట్టుకుంటామని తిరుమల పోలీసులు తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునివ్వండి

- **చంద్రబాబుతో ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట, మహానాడు:**
అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలనే కసితో పరుగులు పెడుతున్నానని, ప్రభుత్వం తరఫున తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబు విన్నవించారు. ఈ మేరకు సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. అభివృద్ధికి మీరు రోల్ మోడల్, అదే స్ఫూర్తితో నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నో వనరులున్న నరసరావుపేట నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబాటుకు గురైందన్నారు. అభివృద్ధికి పెద్దపీట వేసే మీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధికి దిక్సూచిగా మార్చాలని కోరారు.

అనంతరం మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి,నిమ్మల రామానాయుడిని కలిశారు. నియోజకవర్గంలో సాగునీటి కాల్వల్లో సిల్టు పేరుకుపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందుల్ని తెలిపారు. తక్షణమే సాగునీటి కాలువల్లో పూడిక తొలగించే పనులు చేపట్టాలని, అందుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని



నిమ్మల రామానాయుడుకి కోరారు. వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలంటే, ముందు సాగునీటి రంగాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే డా.చదలవాడ పేర్కొన్నారు.

## హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్

- **హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులు**
- **గన్నవరం ఎయిర్పోర్ట్ నందు వారికి ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**గన్నవరం, మహానాడు:**
ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హాజయాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యా లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు హజ్ యాత్రను ముగించుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రి వర్యులు ఫరూక్ ఘనంగా వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు మైనార్టీ





శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వారికి మా హజ్ యాత్రికుల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్ ఐఏఎస్, హజ్ కమిటీ సీఈవో అబ్దుల్ ఖాదర్, టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్రప్రధన కార్యదర్శి ఎండి ఫాతుల్లా, ముస్లిం మత పెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో జర్నలిస్టులపై జరిగిన
# పోలీసుల దాడిని ఖండిద్దాం

- **అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి**
- **HUJ-TUWJ నేతలు**

**హైదరాబాద్,**
ఉస్మానియా యూనివర్సిటీలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను అమానుషంగా పోలీసులు లాక్కెళ్లడం అప్రజాస్వామికమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (HUJ) అధ్యక్షులు శిగ శంకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజులు ఘటనపై స్పందించారు.

ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన జీటీవీ ప్రతినిధి చరణ్ పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. చొక్కా పట్టుకుని లాక్కెళ్లడమే కాకుండా, కెమెరాలను తీయొద్దంటూ బెదిరించడం దారుణమన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ జర్నలిస్టుల పట్ల దాడులకు పాల్పడడం అడప దడప జరుగుతూనే ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన పోలీసుల పట్ల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

### వార్తలు కవర్ చేయడమే వారు చేసిన తప్పా?

**- బి.ఆర్.ఎస్. అధికార ప్రతినిధి డా.ఎర్రోళ్ల శ్రీనివాస్**

డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నిరసనలు తెలియజేస్తుంటే, విధి నిర్వహణలో భాగంగా ఆ వార్తలు కవర్ చేయడమే వారు చేసిన తప్పా? మాది కంచెల ప్రభుత్వం కాదు, ఆంక్షల ప్రభుత్వం కాదని చెప్పిన కాంగ్రెస్ నాయకులు జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్నారు.

గత రెండు మూడు రోజులుగా బాష్ప వాయువులతో, పోలీస్ పాహారాలో ఉస్మానియా యూనివర్సిటీ మళ్లీ సమైక్య రాష్ట్రాన్ని తలపిస్తుంది. అరెస్టు చేసిన జర్నలిస్టులను, విద్యార్థులను, నిరుద్యోగులను మరియు విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలి. లేదంటే ఈ కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి బి.ఆర్.ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటూ వారి తరపున పోరాటం చేస్తుంది.

## అయిదేళ్లలో వసతి గృహాలు విలవిల

- **పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం**
- **వసతి గృహాల్లో ఖాళీలు భర్తీచేస్తాం**
- **రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి హామీ**

**అమరావతి, మహానాడు:**
వైసీపీ అయిదేళ్ల పాలనలో సాంఘిక సంక్షేమ శాఖ అధఃపాతాళంలోకి వెళ్లిపోయిందని, కనీసం వేతనాలు కూడా సరిగా ఇవ్వలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో మూడవ రోజు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని, వసతి గృహాల్లో ఖాళీలను భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక మంత్రి డా.వీరాంజనేయస్వామి తెలిపారు.

ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘ నాయకులు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు మంత్రిని కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు తమ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో కనీసం తమకు వేతనాలు కూడా సరిగా ఇవ్వలేదన్నారు. సరిపడా ఉద్యోగులు లేక ప్రిన్సిపాళ్లకు అధనంగా ఇతర ప్రాంతాల్లో మరొక పాఠశాలకు ఇన్చార్జిగా నియమించడంతో పని భారంతో ఇబ్బందులు పడుతున్నామని, ఖాళీలు భర్తీ చేయాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వంలో కనీసం తమ సమస్యలు కూడా చెప్పుకునే వీలు ఉండేదని కాదని మంత్రికి తెలిపారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....త్వరలో ఖాళీలు భర్తీచేస్తామని, సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలకు, పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు.

అనంతరం ఎస్.ఎఫ్.ఐ విద్యార్థులు మంత్రిని కలిసి వసతిగృహాల్లో మెస్ చార్జీలు పది నెలలుగా బకాయిలు ఉన్నాదయని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వసతి గృహాల్లో విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని ప్రతి నెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మంత్రిని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని మా ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూస్తామని మంత్రి అన్నారు.



## పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై విచారణ 18కి వాయిదా

**గుంటూరు,మహానాడు:**
మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్లపై విచారణ ఈ నెల 18కి వాయిదా పడింది. 2 కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఇవాళ గుంటూరు అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో పిన్నెల్లి తరఫు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేయగా కోర్టు నిరాకరించింది. పిన్నెల్లికి బెయిల్ ఇవ్వొద్దని ప్రభుత్వ తరఫు SPP అశ్విని కుమార్ వాదనలు వినిపించారు. దీంతో కేసు విచారణను కోర్టు 18కి వాయిదా వేసింది.

## ఏపీలో రూ.4 వేల కోట్ల
# పెట్టుబడులకు విన్ ఫాస్ట్ ఆసక్తి

**అమరావతి, మహానాడు:**
ప్రపంచంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో పేరున్న విన్ ఫాస్ట్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విన్ ఫాస్ట్ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ, సంస్థ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి టి.జి తెలిపారు. వియత్నాంలో ఎంతో పేరుగాంచిన ఈ సంస్థ ఏపీలో రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు మంత్రి చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో కానీ క్రిష్ణపట్నంలో కానీ ఎలక్ట్రానికి వెహికల్, బ్యాటరీ తయారీ ప్లాంట్‌ను పెట్టే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అన్నివిధాలా అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం



సిద్ధంగా ఉన్నట్లు చంద్రబాబు చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. 30 రోజుల తర్వాత రాయితీలపై చర్చించి అంతా ఒకే అయితే కంపెనీ ఎక్కడ ఏర్పాటుచేసే విషయం తెలుస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడంతో పారిశ్రామిక వేత్తలు ఏపీకి తరలివస్తున్నారన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కంపెనీ ప్రతినిధులకు విందు ఇచ్చారని మంత్రి తెలిపారు.

5

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 11, జులై 2024



# గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డులు, పెన్షన్‌లు పునరుద్ధరించండి!



- 15వ రోజుకు "ప్రజాదర్బార్"
- ప్రతిఒక్కరి విన్నపాలు ఆలకించిన మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:**
గత ప్రభుత్వ హయాంలో తొలగించిన పెన్షన్‌లు, రేషన్ కార్డులు పునరుద్ధరించి ఆదుకోవాలంటూ ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ, శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్ కు" విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. 15వ రోజు "ప్రజాదర్బార్"కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. అనారోగ్యంతో బాధపడుతున్నామని.. ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అన్యాక్రాంతమైన తమ భూముల సమస్యలు పరిష్కరించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి నుంచి విన్నపాలు స్వీకరించిన మంత్రి లోకేష్.. వాటి పరిష్కరానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.







## గడ్డం గ్యాంగ్‌పై చర్యలు తీసుకోండి

కృష్ణా జిల్లా గుడివాడలో గడ్డం గ్యాంగ్ ఆగడాలకు తీవ్రంగా నష్టపోయానని, సదరు గ్యాంగ్ పై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మునునూరి హరికృష్ణ మంత్రి లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో ఎమ్ఎస్‌వోగా, ఆపరేటర్ గా పనిచేస్తున్నాను. 2017లో ఏపీ టిడ్కో గృహాలకు ఫైబర్ నెట్ ప్రసారాలు అందించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని రూ.50 లక్షల వ్యయంతో వైరింగ్, సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రసారాలు అందించాను. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. అప్పటి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అండతో గడ్డం గ్యాంగ్ రంగంలోకి దిగి ఫైబర్ నెట్ సిగ్నల్ వ్యవస్థకు విద్యుత్ ప్రసారం కాకుండా అడ్డుకున్నారు. నన్ను తీవ్రంగా వేధించారు. వైర్లను ధ్వంసం చేసి నష్టపరిచారు. గడ్డం గ్యాంగ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని, వారి నుంచి రక్షణ కల్పించాలని హరికృష్ణ కోరారు. సదరు విజ్ఞప్తిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.









## పెన్షన్‌లు, రేషన్ కార్డులు పునరుద్ధరించండి

క్యాన్సర్‌తో బాధపడుతున్న తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం నవులూరుకు చెందిన పుల్లకూర అరుణ మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా రేషన్ కార్డు, పెన్షన్ మంజూరు చేయలేదని, ప్రజా ప్రభుత్వంలో వాటిని మంజూరు చేయాలని నవులూరుకు చెందిన ఏఎస్ భ్రమరాంబ కోరారు. గత ప్రభుత్వం తొలగించిన వృద్ధాప్య పెన్షన్ పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన బత్తుల కృష్ణ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తన కుమారుడికి పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన బి.రంగారావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె మంచానికి పరిమితమైందని, ఎలాంటి ఆధారం లేదని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన తోకల బాలాజి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రద్దు చేసిన రేషన్ కార్డు, వితంతు పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరి కుప్పురావు కాలనీకి చెందిన జి.వెంకట లక్ష్మీ కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన పి.అభికేష్ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన సీహెచ్.పల్లవి కోరారు. తన 75 సెంట్ల భూమిని కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కబ్జాదారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తెనాలి మండలం, కొలకలూరుకు చెందిన మునునూరు నాగేశ్వరరావు కోరారు. మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద మూడు దశాబ్దాలుగా నివసిస్తున్న తమకు దారి సమస్య ఉందని, పరిష్కరించాలని ఏపీఎస్పీ విశ్రాంత ఉద్యోగులు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్టేట్ పోలీస్ అసోసియేషన్ ఎలక్షన్ కాలపరిమితి ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించాలని మంగళగిరి 6వ బెటాలియన్ సిబ్బంది కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బి-ఫార్మసీ అభ్యర్థులకు పోస్టింగ్ లు ఇవ్వకుండా గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, తిరిగి ఉద్యోగాలు ఇప్పించాలని బీ-ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ నిరుద్యోగులు కోరారు. సీపీఎస్ విధానం అమలు తేదీ కంటే ముందే నియామకపత్రాలు పొందిన తమకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 2003 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుళ్లు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.













జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 11, జులై 2024

## రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరిస్తాం..

- కృష్ణా డెల్టాకు నీటి విడుదల
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, మహానాడు:**
రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరిచ్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇకపై రాష్ట్రంలో ఏ ఒక్క ఎకరాకు నీరు అందలేదు అనే మాట రాకుండా చూసుకునే బాధ్యత తీసుకుంటామని గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం ప్రకాశం బ్యారేజ్ నుంచి ఎడమ కాల్వ లకు నీటిని విడుదల చేసిన సందర్భంగా రవీంద్ర మాట్లాడారు. కృష్ణా





తూర్పు డెల్టాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా 11 నియోజక వర్గాల్లో 35 మండలాల్లో లక్షలాది ఎకరాలను స్థిరీకరించడమే లక్ష్యంగా సాగు నీరు విడుదల చేశామన్నారు.
పులిచింతలలో 35 టీఎంసీల నీరు ఉండే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం 0.5 టీఎంసీల నీరు కూడా లేకుండా చేశారన్నారు. పట్టిసీమ పంపులు ఉల్లిపాయలకు వేయాలి అని గత పాలకులు అన్నారు. వారికి ఈ రోజు సవాల్ చేస్తున్నాం.. వచ్చి చూడండి.. పత్తిసీమతో ప్రజలకు మేలు కలుగుతుంది. కాలవల్లో పనులు చేయకుండానే కోట్లలో బిల్లులు చేసు కున్నారు. తూడు తీయకుండా ప్రజల సొమ్మును తోడుకున్నారు. ప్రజలపై ఎంత చిత్తశుద్ధి ఉందో గత ఐదేళ్లుగా చూశామ న్నారు. మా ప్రభుత్వంలో ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించి మా చిత్తశుద్ధి నిరూపించుకుంటా మని అన్నారు. నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు కాగితపు కృష్ణప్రసాద్, బోండా ఉమ, మండలి బుద్ధ ప్రసాద్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, తదితర నేతలు పాల్గొన్నారు.

## దర్శి రూపురేఖలే మారబోతున్నాయి

- కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**దర్శి, మహానాడు:**
త్వరలో దర్శి రూపురేఖలే మారబోతున్నాయని కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వాన రాష్ట్రంలో



అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. వారి స్ఫూర్తి, చేయూత, ప్రభుత్వ సహకారంతో దర్శి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. బుధవారం దర్శి పట్టణంలోని 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ....
ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల మరమ్మత్తులు చేయకుండా.. నూతన రోడ్ల నిర్మాణం పట్టించుకోక పోవడంతో నియోజకవర్గాల అభివృద్ధి దాదాపు కుంటుపడి పోయిందన్నారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తింపు తెచ్చుకుంటుం దన్నారు. అందులో భాగంగానే ప్రధాన రహదారులతో పాటు లింకు రోడ్లు, కాలనీల రోడ్ల నిర్మాణం పై దృష్టి పెట్టామన్నారు. అదేవిధంగా పట్టణంలోని పార్కుల అభివృద్ధితో పాటు నగర సుందరీకరణ పనులపై కూడా ఇప్పటికే ప్రణాళికలు రూపొం దించే పనిలో ఉన్నామన్నారు. గతంలో చంద్రబాబునాయుడు దర్శి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయి మద్దతునిస్తామని హామీనిచ్చినట్లు ఆమె గుర్తు చేశారు. ఆ హామీలను నెరవేర్చడానికి తాగునీటి వసతులు, రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు అంచనాలు రూపొందిస్తున్నామని వివరించారు. పార్లమెంటు సభ్యులు మాగంటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఎంపీల్యాడ్స్ కేటాయించి దర్శి నియోజకవర్గాన్ని గతంలో ఎవరూ చేయనంత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్, DE రహీమ్, మున్సిపల్ వైస్ చైర్మన్‌తో పాటు పలువురు 9వ వార్డ్ కౌన్సిలర్ వై. సరస్వతి – వై.వి.సుబ్బయ్య, కౌన్సిలర్లు పసుపులేటి శేషమ్మ – దత్రాత్రేయ, నక్క రంగా, దినకర్, రాంగిరి, శ్రీనాద్, తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్నా ), వివిధ హొదాల్లో ఉన్న నేతలు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు
- జీవీకి అడ్వాన్సు బర్తడే విషెస్ తెలిపిన తెదేపా నేతలు

**వినుకొండ, మహానాడు:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఆయన స్ఫూర్తితో అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం ఉదయం గుంటూరులో ఉంటున్న వినుకొండ తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఆయన నివాసంలో అడ్వాన్సు బర్తడే విషెస్ తెలియజేస్తూ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన నా బర్తడే అయినప్పటికీ ముందస్తుగా నాకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసినందుకు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ అభిమానాన్ని మరువ లేనని, నా గెలుపులో మీ అందరి సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానాడు మీడియా అధినేత బోడెపూడి వెంకట సుబ్బారావు, ముక్కపాటి రవి, పత్తిపాటి ప్రసాద్, బొల్లా పేరయ్య, గోనుగుంట్ల వెంకటేశ్వర్లు, మక్కెన రామాంజనేయులు, భైరపనేని శ్రీనివాసరావు, గంగినేని గురుస్వామి, వజ్జా వీరాంజనేయులు, బోయపాటి పేరయ్య, పాపసాని నాగేశ్వరరావు, బుజ్జి, మేదరమెట్ల నాగేశ్వరరావు, గంగినేని బాబు తదితరులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలు ఛీ కొట్టినా.. హత్యా రాజకీయాలను వీడని వైసీపీ

- అనంతపురంలో టీడీపీ కార్యకర్తను పొట్టన పెట్టుకున్న వైసీపీ గూండాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్

**అనంతపురం, మహానాడు:**
అనంతపురంలో టీడీపీ కార్యకర్తను పొట్టన పెట్టుకున్నారని, ప్రజలు ఛీ కొట్టినా హత్యా రాజకీయాలను వైసీపీ ఇంకా ప్రోత్సహిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం మెచ్చిరిలో టీడీపీ కార్యకర్త గొల్ల ఆదెప్ప హత్య బాధాకరం. కర్ణాటక వెళ్లి తిరిగి వస్తున్న ఆదెప్పను అడ్డుకున్న వైసీపీ కార్యకర్తలు అతనిపై కత్తులతో దాడి చేసి నరికి చంపారు. యథా లీడర్ తథా క్యాడర్ అన్నట్టు జగన్మోహన్ రెడ్డి బాటలోనే వైసీపీ రౌడీ మూకలు పయనిస్తున్నారన్నారు. అరాచక పాలన భరించలేక ప్రజలు ఛీ కొట్టినా జగన్మోహన్ రెడ్డి మరణశాసనం రాస్తూనే ఉన్నాడు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 9 మంది టీడీపీ కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు. గ్రామంలో ఆలయ అర్చకత్వం విషయంలో ఆదెప్పతో గొడవ పడిన వైసీపీ కార్యకర్తలు అతనిపై కక్ష పెట్టుకుని మాటు వేసి హతమార్చారన్నారు. మృతుని కుటుంబ



సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని, ఆదెప్ప కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

- ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**అత్తలూరు, మహానాడు:**
ఆంధ్ర రాష్ట్రానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. అమరావతి మండలం అత్తలూరు గ్రామపంచాయతీ పరిధిలో గల నూతలపాటి వారి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోని అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు.
తెలుగు వారి కీర్తిని దశ దిశల చాటిన మహనీయుడు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలని తపన పడిన మానవతావాది నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు.
తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అని అన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం రైతులకు టార్పాలిన్ పట్టాలు మరియు కౌలు రైతు కార్డులు అందజేశారు.



## నిర్మాణ రంగానికి ఊపిరులూదిన చంద్రబాబు

- ఉచిత ఇసుకతో లక్షల మంది కార్మికులకు మేలు
- వైసీపీ చేయలేని పనిని చంద్రబాబు చేశారని కడుపుమంట
- ఉచిత ఇసుక పంపిణీపై నీలిమిడియా దుష్ప్రచారం
- వైసీపీ అధికారంలో భకాసురులుగా ఇసుకను బొక్కారు
- వైసీపీ అబద్ధాలను నిజాలు చేయాలని చూస్తోంది
- వైసీపీ ఖచ్చితంగా గత చరిత్రగా మిగిలిపోతుంది

**మంగళగిరి, మహానాడు:**
ఉచిత ఇసుకతో లక్షల మంది కార్మికులకు మేలు చేకూర్చి, నిర్మాణ రంగానికి చంద్రబాబు ఊపిరులూదారు. అబద్ధాలు అసత్యాన్ని నమ్ముకున్న వైసీపీ ఖచ్చితంగా గత చరిత్రగా మిగిలి పోతుందని... రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. వైసీపీ చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న కడుపుమంటతో నీలి మీడియాతో విష ప్రచారం చేయిస్తూ.. ఉచిత ఇసుక పంపిణీపై తప్పుడు రాతలు రాయిస్తున్నారని మండి పడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

**కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ..**
కుదేలైన నిర్మాణ రంగానికి పునర్జీవం కల్పించాడానికి... లక్షలమంది కార్మికులు ఉపాధిని తిరిగి పొందేందుకు చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీని తీసుకు వచ్చారు. ప్రభుత్వం గుర్తించిన స్టాక్ యార్డ్ లలో ఉన్న ఇసుకను ఉచితంగా తీసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వైసీపీ చేయలేని పనిని చంద్రబాబు చేశారన్న అసూయ వైసీపీ నేతల్లో నిండింది. ఉచిత ఇసుకపై నీలిమిడియాతో వైసీపీ దుష్ప్రాచారం చేస్తోంది. గడిచిన ఐదేళ్లలో వైసీపీ నేతలు సహజవనరులను దోచుకున్నారు. అధికారికంగా రూ.475 పెట్టి ప్రభుత్వానికి రూ. 375 వసూలు చేశారు. అనధికారికంగా అంతకు రెండింతల ధరలకు విక్రయించి దండుకున్నారు. ఇప్పుడు ఎక్కడైనా ఉచితంగా ఇసుక అందుబాటులో ఉంది. లోడింగ్, రవాణా ఛార్జీలను మాత్రమే వసూలు చేస్తూ ప్రజలకు ఇసుకను అందిస్తుంటే వైసీపీ నేతలకు కడుపుమంట ఎందుకు ?
లక్షల మందికి మేలు జరుగుతుంటే వైసీపీ నేతలకు ఎందుకు అసూయ? ఎందుకు విషం కక్కుతున్నారు? కొడాలి నాని వెళ్లి పరిశీలించాడు.. అంతా సక్రమంగానే ఉందని మౌనంగా వచ్చాడు. ఉచిత ఇసుకతో దాదాపు 125 విభాగాల వారు బతికేందుకు చంద్రబాబు అవకాశం కల్పిస్తే వైసీపీ, నీలిమీడియా విష ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి నెలలోనే ఒక్కొక్క హామీని అమలు చేస్తూ.. ప్రజల్లోకి వెళ్తుంటే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వైసీపీ నేతల స్వార్థం, ధన దాహానికి నిర్మాణరంగం కుదేలైంది. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పించే నిర్మాణరంగాన్ని ఇబ్బందులు పాలు చేశారు. 50 లక్షల మంది భవనిర్మాణ కార్మికులు విపరీతమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయేలా చేశారు. కొత్త ఇసుక పాలసీతో భవనిర్మాణ కార్మికులను రోడ్డు పాలు చేశారు.



కరోనా సమయంలో కూడా కనికరం లేకుండా నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసింది. టీడీపీ ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. వైసీపీకి ప్రతిపక్ష హొదా కూడా ఇవ్వలేదంటే జగన్ రెడ్డిని ఎంత కసితో ప్రజలు ఓడించారో ఆ పార్టీ నేతలకు అర్థం కావడంలేదా? జగన్ రెడ్డి దుష్పరిపాలన వలన, దుర్నీతి వలన, స్వార్థం వలన, నియంతృత్వ పోకడతో వ్యవస్థలను భ్రష్టు పట్టించి రాజ్యంగ ధర్మాలను విస్మరించి వైసీపీ నేతలు సాగించిన రాక్షస పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులుగా మారారు. వైసీపీని రాష్ట్రం నుండి తరమికొట్టడానికి తిరుగులేని తీర్పు ఇచ్చినా వైసీపీ నేతలకు సిగ్గు, బుద్ధి రావడంలేదు. నీలిబుద్ధి, లేహ్యాబుధి, వక్రబుధి ఇంకా మారకుంటే వైసీపీ నేతలను ఆ దేవుడు కూడా బాగుచేయలేడు. ఉచిత ఇసుక విధానం ఒక పవిత్రకార్యక్రమం, లక్షల మందికి మేలు చేసే కార్యక్రమంపై విష ప్రచారం చేస్తారా? మీకు అసలు బుద్ధి ఉందా? ఇకనైనా మారండి ప్రజల తరుఫున మాట్లాడటం నేర్చుకోండి.
సోషల్ మీడియా పేటిఎం బ్యాచ్ ఉందని నీలి మీడియా పత్రిక ఉందని ఒక అసత్యాన్ని పదేపదే ప్రజలకు తెలియ చెప్పడం ద్వారా దాన్ని నిజం చేద్దామనుకునే భ్రమలో ఉన్నారు. మీ అబద్ధాలను ప్రజలు తిప్పి కొట్టి చంద్రబాబుకు పట్టం కట్టారు అయినా మారలేదు. నిజాలను మరుగు పరచాలనో, సత్యాన్ని సమాధి చేయాలని ప్రయత్నం చేస్తే ఆ సత్యమే మిమల్ని, మీ పార్టీని దహిస్తుంది. ఖచ్చితంగా వైసీపీ అనేది గత చరిత్రగా మిగిలిపోతుంది. వైసీపీ భవిష్యత్ లేని పార్టీ.. ఆపార్టీ కార్యక్రమాలు ఇక ఉండవు. వైసీపీ నేతలు ఇకనైనా నిజాలు మాట్లాడటం నేర్చుకోవాలి. ప్రభుత్వంపై విషం చిమ్మడం మానుకోవాలి. చంద్రబాబు బలమైన నాయకత్వం ఏపీకి అవసరమని నమ్మి ప్రజలందరు ఏకపక్షంతో తీర్పు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ సహకారం, బీజేపీ బలంతో ఎన్డీఏ కూటమికి అఖండ మెజార్టీ వచ్చింది. ప్రజలందరి మేలుకోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికోసం కూటమి ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకోంటుంది. భవిష్యత్‌లో మరన్ని అద్భుతాలు జరగబోతు న్నాయి. ఆంధ్రప్రదేశ్ నుదిటి రాతను మార్చే శక్తి, యుక్తి చంద్రబాబుకు ఉంది. ప్రజానీకం కోసం, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్నీ స్వాగతించి బలపర్చాలని ప్రజలను కోరారు.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 11, జులై 2024

## గుజ్జనగుండ్ల పార్కును అభివృద్ధి చేస్తా: గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు:

గుంటూరు నగర వాసులకు ఆహ్లాదాన్ని పంచే పార్కులను పరిశుభ్రంగా ఉంచి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి అధికారులను ఆదేశించారు. పార్కును పరిశీలించి పార్కు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులో సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకొనివచ్చారు. ప్రధానంగా పార్కులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండటం వలన అది ప్రమాదకరంగా ఉందని, దాన్ని పార్కు బయట ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కోరారు. ఈ విషయంపై గళ్ళా మాధవి స్పందిస్తూ... విద్యుత్ శాఖ అధికారులతో



మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

తెనాలి, మహానాడు:

జాతీయ కోర్కెల దినోత్సవం సందర్భంగా చినరావూరు పార్క్ సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ, ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ... కార్మకులందరికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. స్కీమ్ వర్కర్లను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం, పెన్షన్, సామాజిక భద్రత కల్పించాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ కార్మికులకు కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని వారికే ఖర్చు చేయాలి. ముఠా కార్మికులకు సంక్షేమ చట్టం తేవాలి. ఇ.పి.యస్. కనీస పెన్షన్ రూ.9 వేలు చేయాలి. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. విశాఖ ప్రైవేటీకరణను ఆపాలి. ప్రభుత్వ సంస్థల లీజ్ (యన్.యమ్.పి) ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.



## పల్నాడు జిల్లాలో పులి సంచారం

వెల్దుర్తి, మహానాడు:

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం దావుపల్లి అటవీ ప్రాంతంలో పులి సంచారం వెలుగుచూసింది. బొటుకుల పాయ బేస్ క్యాంపు వద్ద పులి తిరుగుతున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. అటవీ ప్రాంతంలో నీరులేక జంతువులు సాసర్ పిట్ల వద్దకు వస్తున్నాయని విజయపురి సౌత్ రేంజర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. అయితే నాలుగు రోజుల కిందట ఈ పులి సంచరించినట్లు తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతం కావడంతో పులుల సంచారం ఇక్కడ ఉంటుందని వివరించారు.

## సూర్యలంక బీచ్‌కు అనుమతి

- బాపట్ల రూరల్ సీఐ వై.శ్రీహరి

బాపట్ల, మహానాడు:



గత కొంతకాలంగా సూర్యలంక బీచ్‌లో పర్యాటకులను అనుమతించడం నిషేధించారు. చీరాల రామాపురం బీచ్ అలాగే సూర్యలంక సముద్ర తీరంలో కొంత మంది యువకులు గల్లంతవడంతో సముద్ర తీరంలో పర్యాటకులను నిషేధించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఉత్తర్వుల మేరకు వాతావరణ శాఖ సలహా మేరకు బాపట్ల మండలంలోని సూర్యలంక బీచ్‌లో జులై 10 నుంచి సందర్శకులను అనుమతిస్తున్నామని బాపట్ల రూరల్ సీఐ శ్రీహరి తెలిపారు. సందర్శకులు సూర్యలంక బీచ్ లో పోలీసు వారి హెచ్చరికలను పాటించాలన్నారు. మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లడం ప్రమాదకరం. ఈత కోసం లోతుకు వెళ్లకూడదని సూచించారు. పోలీసు అధికారులు చెప్పే సూచనలు సలహాలు పాటిస్తూ బీచ్ లో గడపొచ్చని తెలిపారు.

## రూ.55.6 లక్షల ఎరువులు సీజ్

గుంటూరు, మహానాడు:

గుంటూరు జిల్లాలో వ్యవసాయశాఖ రాష్ట్ర స్థాయి తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీ చేపట్టాయి. మంగళవారం గుంటూరు నగరంతో పాటు, తెనాలి, మేడికొండూరు, ప్రత్తిపాడు మండలాల పరిధిలో విత్తనాలు, ఎరువులు, పురుగు



మందుల నిల్వ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. రూ. 55. 6 లక్షల విలువైన 6. 88 టన్నుల బయో ఉత్పత్తులు, 219 టన్నుల ఎరువులు విక్రయం నిలుపుదల చేశారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పడతాం...

- పట్టిసీమ లేకుంటే వలసలే గతి
- నీటి వనరుల వృథా గత పాలకుల వైఫల్యం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు

విజయవాడ, మహానాడు:

రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి, ప్రజల త్రాగు, సాగు నీటి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం ప్రకాశం బ్యారేజీ కృష్ణా పశ్చిమ డెల్టా హెడ్ రెగ్యులేటర్ వద్ద కాలువలకు నీటిని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు విడుదల చేశారు. అంతకు ముందు పూజా కార్యక్రమాలు నిర్వహించి పసుపు, కుంకుమలు సమర్పించి నీటిని విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ....

ఈ రోజు ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణ తూర్పు డెల్టా, కృష్ణ పశ్చిమ డెల్టా నుండి త్రాగు, సాగు నీరందించడం ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉందన్నారు. పట్టిసీమ గోదావరి జలాలు కృష్ణానదికి చేరకుంటే ప్రజలు వలసలు వెళ్లే పరిస్థితి దాపురించేదన్నారు. పంటలు పండించడంతో పాటు 40 లక్షల మంది దాహార్తిని తీరుస్తున్నామంటే అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనీకత, ముందుచూపే అన్నారు.

బ్రిటిష్ పాలనకంటే గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన రైతులకు అత్యంత దుర్భర పరిస్థితి కలిగిందన్నారు. బ్రిటిష్ వారు గోదావరి, కృష్ణా ప్రాంతాల ప్రజలపై చూపిన ప్రేమ, మమకారం ప్రజల ఓట్లతో గెలిచిన గత ముఖ్యమంత్రికి లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఆ రోజు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవడానికి నాలుగు ఐదు సంవత్సరాలు పడుతుందని భావించి ప్రతి సంవత్సరం మూడు వేల టియంసీల నీరు వృధాగా సముద్రంలోకి పోతోందని, ప్రాజెక్ట్ పూర్తి అయ్యే వరకు కనీసం గోదావరి జలాలు కృష్ణాకు మరలుస్తామని భావించి రూ. 1300 కోట్ల తో పట్టి సీమ ప్రారంభిస్తే ఆ రోజు అసెంబ్లీలో వైయస్.జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకించారన్నారు. పట్టిసీమకు రూ.1300 కోట్లు పెడితే 2015 నుండి 2019 వరకు నాలుగు సంవత్సరాల్లోనే 300 టీయంసీ ల నీరు కృష్ణా డెల్టాకు ఇచ్చి 50 వేల కోట్ల సంపద రైతులు సృష్టించేటట్లు చేశారన్నారు.



పట్టిసీమ లేకపోతే ఈ రోజు కృష్ణా డెల్టా ప్రజలు వలస పోవడమే జరిగేదన్నారు. మనకు ప్రత్యామ్నాయంగా పులిచింతల ఉందన్నారు పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో ముప్పైన్నర టీయంసీల నీటిని నిల్వ చేసుకొని జులై నెలలో కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేస్తారు. ప్రస్తుతం అర టీయంసీ నీరు కూడా లేదని, అంటే ఉన్న నీటిని సరిగా మేనేజ్మెంట్ చేయకుండా సముద్రంలో వృధాగా వదిలి వేయడం కృష్ణా డెల్టా ప్రజలకు ద్రోహం చేయడమేనన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి, దానిని ఆఖరి పొలం వరకు తీసుకు వెళ్లాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గత నాలుగు సంవత్సరాల నుండి మెయిన్టేనెన్స్ లేకపోవడం వల్ల ఎత్తిపోతలను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు.

పట్టిసీమతో పాటు తాడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కరల మరమ్మత్తు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోదావరి జలాలు ఈస్ట్, వెస్ట్ డెల్టాల్లో పరవళ్ళు త్రొక్కుతుండడం ముఖ్యమంత్రి దూరదృష్టికి నిదర్శనం అన్నారు. ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా పశ్చిమ డెల్టాకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగింది. రాష్ట్రానికి, రైతాంగానికి జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహానికి భవిష్యత్తులో ఇటువంటి వ్యక్తి రాజకీయానికి, ప్రజాస్వామ్యానికి అర్హుడు కాదనే విషయాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ నారాయణ రెడ్డి, ఎస్.ఈ ఇరిగేషన్ ఉమామహేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లిఖార్జున, రాష్ట్ర అపెక్స్ మాజీ సభ్యులు ఆళ్ళ గోపాలకృష్ణ , కృష్ణా - పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ మైనేని మురళి కృష్ణ, కృష్ణా - తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుప్తా శివరామకృష్ణ, టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్తనందం అబద్దయ్య, పరిశీలకులు వెంకట సత్యనారాయణ, టౌన్ ప్రెసిడెంట్ వెంకట రావు, నీటి పారుదల శాఖాధికారులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయండి

- ప్రతి రోజు ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు

విజయవాడ, మహానాడు:




ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండలి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలకు వెళ్ళి తమ సమస్యలు తెలియచేసేందుకు, ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రతి రోజు రెండు గంటల పాటు నిర్దేశిత సమయాన్ని ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమయ్యారు. మండలి ప్రధాన కార్యాలయంతోపాటు రీజినల్, జోనల్ కార్యాలయాల్లోనూ ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు సమయం కేటాయించాలన్నారు. మండలి వెబ్ సైట్లో రాష్ట్రంలో వాయు, జల, శబ్ద కాలుష్యాల వివరాలను ప్రజలకు అవగాహన కలిగించే విధంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గం. నుంచి 5 గం. మధ్య ఫిర్యాదులు స్వీకరణ, సమస్యలు తెలుసుకొనేందుకు సమయం నిర్దేశిస్తామని మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో మండలి అధికారులు ఎన్.వి.భాస్కర రావు, కె.శ్రీరామ మూర్తి, పి.ప్రసాద రావు పాల్గొన్నారు.



## రమేష్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి

గుంటూరు, మహానాడు:

గుంటూరు పట్టణానికి చెందిన మాజీ టూబాకో బోర్డు మెంబర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాస్తి రమేష్ కుమార్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, NRI టీడీపీ అధికార ప్రతినిధి కోమటి జయరాం.

## ప్రతి ఇంటికీ తాగునీరందిస్తాం..

- వాటర్ పంపింగ్ బూస్టర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, మహానాడు:

నరసరావుపేట పట్టణంలోని ప్రతి ఇంటికీ సరిపడా తాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణంలోని 1, 2, 3, 4, 5 వార్డులకు తాగునీరు అందించే పంపులకు బూస్టర్ రూంను ఎమ్మెల్యే చదలవాడ ప్రారంభించారు. దాదాపు పది నెలలుగా అవస్థలు పడుతున్న పేట ప్రజానీకానికి కేవలం ఒక్క నెలలో పరిష్కారం చూపామన్నారు. గతంలో ఇలాంటి బూస్టర్లు లేకపోవడంతో అరకొర నీటి సరఫరాతో ప్రజలు అవస్థలు పడ్డారని, ఇకపై అలాంటి ఇక్కట్లు లేకుండా చేస్తానన్నారు. బూస్టర్ ఏర్పాటుతో ఎత్తు ప్రాంతాల్లో ఉండే వారికి, టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు ఎక్కువ మేలు జరగనుందన్నారు. దాదాపు 20



లక్షల విలువైన బూస్టర్ల ఏర్పాటుతో పేదలకు తాగునీటి సమస్యను దాదాపు తీర్చినట్లేనని ఎమ్మెల్యే డా.చదలవాడ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, మునిసిపల్ డీ.ఈ, టీడీపీ నాయకులు కొవ్వూరు బాబు, షంషేర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియా బాధితులను పరామర్శించిన కలెక్టర్

పిడుగురాళ్ల, మహానాడు:

పిడుగురాళ్ల పట్టణం పిల్లుట్ల రోడ్డులోని లెనిన్ నగర్, మారుతి నగర్, లెనిన్ నగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో డయేరియా బారిన పడి చికిత్స పొందుతున్న వారిని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస



రావులు పరామర్శించారు. అనంతరం డయేరియా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలకు ఆదేశించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 11, జులై 2024



రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్‌గా గుర్నాథ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. లక్డికాపూల్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గుర్నాథ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



సచివాలయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు ఒక్కొక్కరికి రూ.25లక్షల చెక్కును అందించిన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి




# రాష్ట్ర వనరులు, సంపదను ప్రజలకే పంచుతాం

ప్రజల చెమట, శ్రమ ద్వారా పన్నుల రూపేణా రాష్ట్ర ఖజానాకు వచ్చిన ప్రతి పైసను దుర్వినియోగం కాకుండా న్యాయబద్ధంగా ధర్మం ప్రకారంగా ప్రజలకు పంపిణీ చేయడం కోసమే ప్రజల అభిప్రాయ సేకరణకు 10 జిల్లాల్లో పర్యటించి రైతు భరోసా విధివిధానాలను రూపొందిస్తున్నామని వెల్లడించారు.

ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి కాపాడుకుంటుందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజల జీవన భృతి కి దోహదపడుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని దృఢ సంకల్పంతో నెరవేర్చడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో రైతు భరోసా పథకంపై రాష్ట్ర కేబినెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృత సాయి సమావేశం జరిగింది.

సమావేశంలో కేబినెట్ సభ్యులు రాష్ట్ర వ్యవసాయ, మార్కె



టింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో రైతులు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులు వివిధ వర్గాల వారు హాజరై, రైతు భరోసా అమలుకు అభిప్రాయాలు, సూచనలు చేశారు.

ఈ సమావేశానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం విడుదల చేయకుండా పెండింగ్లో పెట్టిన రైతు బంధు నిధులను సమయానుకూలంగా ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనందున, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓటాన్ అకౌంటు బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే నిధులను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతుందని ఆయన తెలిపారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలోనే రైతు భరోసా పథకం అమలుపై విధివిధానాల రూపకల్పనకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ నియామకం చేసిందన్నారు.

ఇట్టి సబ్ కమిటీలో భట్టి విక్రమార్క నైన నేను, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, దుద్దిల శ్రీధర్ బాబు లు సభ్యులుగా ఉన్నామన్నారు. రైతు భరోసా కేబినెట్ సబ్ కమిటీ సమావేశం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించి, ఈ పథకం అమలు కోసం ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటన చేసి, ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి విధివిధానాలు రూపొందించాలని నిర్ణయించామన్నారు. అన్ని వర్గాల ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలను నివేదిక రూపంలో రూపొందించి బడ్జెట్ సమావేశాల్లో చట్టసభల్లో సభ్యుల ముందు ప్రవేశపెట్టి చర్చిస్తామని తెలిపారు.

శాసనసభ్యుల అభిప్రాయాల అనంతరం రైతు భరోసా విధివిధానాలు రూపొందడం జరుగుతుందని వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నిజమైన రైతులకు రైతు భరోసా అందించడానికి అన్ని వర్గాల ప్రజల నుండి అభిప్రాయ సేకరణ జరుగుతున్నదని తెలిపారు. పేద రైతులకు సహకారం అందించడానికి ప్రభుత్వం ఓపెన్ మైండెడ్‌గా పనిచేస్తున్నదని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ఆలోచనల మేరకు నిజమైన రైతుకు రైతు భరోసా అందిస్తామన్నారు. గతంలోలా లోపాలు, ఆర్థిక నష్టాలు తలెత్తకుండా, కష్టపడ్డ చిన్న, సన్నకారు రైతులకు చేయూత ఆదుకోవాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి అన్నారు.

సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా చెల్లింపులకు ప్రజల అభిప్రాయ సేకరణ చేపడుతున్నామని అన్నారు. నిజమైన రైతును ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టే, ప్రతి రూపాయి, రాష్ట్ర ప్రజలు వివిధ రూపాల్లో చెల్లించిందేనని ఆయన అన్నారు. గతంలో ఏ పథకం చేపట్టిన ప్రజల అభిప్రాయాలు తీసుకోలేదని, నాలుగు గోడల మధ్య తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేసేవారని అన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు ప్రతి పైసా అకౌంట్ చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఓపెన్ గా డిబేట్ చేసి, ప్రజలు, రైతుల నుండి ఏ అభిప్రాయాలు వస్తాయో, ఎవరికి సాయం చేస్తే, ఆ రైతులు మంచిగా, ఆనందంగా ఉంటారో, వివరాలు సేకరించి అమలు చేయడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. రాష్ట్రంలోని మిగతా 9 ఉమ్మడి జిల్లాల్లో రైతులు, ప్రముఖులు, ప్రజల అభిప్రాయాలు సేకరించి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో పెట్టి, నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులు, రైతుసంఘల నాయకులు, కౌలు రైతులు, డాక్టర్లు, అడ్వకేట్, జర్నలిస్టులు,



శాస్త్రవేత్తలు, పలువురు వారి వారి అభిప్రాయాలను సమావేశంలో వివరించారు. సాగు భూమికే భరోసా అందజేయాలని, చిన్న సన్నకారు రైతులకు న్యాయం చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్యాక్స్ చెల్లింపుదారులను మినహాయించాలని, ఏజెన్సీ ప్రాంతంలో పట్టాలేని రైతులకు రైతు భరోసా అందించాలని కొందరు అభిప్రాయపడ్డారు. అన్ని పంటలకు బోనస్ అందించాలని, కౌలు రైతులకు బోనస్, పట్టా రైతులకు రైతు భరోసా అందించాలని, కౌలు రైతుల గురించి ఆలోచించాలనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు తీసుకొచ్చిన 2011 కౌలు రైతు చట్టాన్ని ప్రజా ప్రభుత్వం పునరుద్ధరించాలని పలువు రైతులు కోరారు. 2014 ముందు రైతులకు ఎరువులు విత్తనాలు ఉచితంగా ఎలా ఇచ్చారు ఇప్పుడు కూడా అదే విధంగా ఇవ్వాలని కోరారు. వ్యవసాయంత్ర పరికరాలు సబ్సిడీలు రాయితీలు ప్రోత్సాహకాలు అందించడంతోపాటు గ్రామాల్లో ఉన్న కోతుల బెడదను నివారించాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు రామసహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే లు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వ్యవసాయ అధికారులు విజయనిర్మల, బాబూరావు, అధికారులు, రైతులు, వివిధ వర్గాల వారు, తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి- మీరూ ఓదార్చుకోండి

- కేటీఆర్‌కు మంత్రి సత్య కౌంటర్
- సత్య ఎక్స్ అకౌంట్‌ను బ్లాక్ చేసిన కేటీఆర్

అమరావతి,మహానాడు:

ఏపీ మంత్రి సత్యకుమార్– బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఎక్స్ వేదికగా కౌంటర్–ఎన్‌కౌంటర్ నడిచింది. చివరాఖరకు సత్య సంధించిన వ్యంగ్యాస్త్రాలు భరించలేక కేటీఆర్, తన ఎక్స్ అకౌంట్‌లో సత్యను బ్లాక్ చేయడం ఆసక్తి కరంగా మారింది. 'నిరంతరం ప్రజల మధ్య ఉండే కేతిరెడ్డి లాంటి వాడు కూడా ఓడిపోవడం ఆశ్చర్యపరిచింద'న్న కేటీఆర్ వ్యాఖ్యలపై సత్య వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దానితో ఆగ్రహించిన కేటీఆర్ తన ఎక్స్‌లో ఆయన అకౌం ట్‌ను బ్లాక్ చేశారు.

ఇంతకూ కేటీఆర్‌పై సత్య ఏం వ్యంగ్యాస్త్రం సంధించారంటే...“ధర్మవరం మాజీ ఎమ్మెల్యే ఓటమి పై తెలంగాణా మాజీ మంత్రి కేటీఆర్ చిలక పలుకులు పలుకుతున్నారు.. ధరణి పేరుతో తెలంగాణలో మీరు నడిపిన భూమాఫియా లాగానే ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో మీ భూభకాసుర మిత్రుడు ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు, ప్రజలు ఆస్తులను ఆక్రమించాడు. చివరికి చెరువులు కొండలను కూడా కబళించాడు. గుడ్ మార్నింగ్ అంటే ప్రజలకు గుర్తుకు వచ్చేది కబ్జా–కలెక్షన్–కరప్షన్–కమీషన్లే. ఫాంహౌస్‌కు పరిమితమైన మీరు ఎక్స్‌లో అడిగినా ధర్మవరం ప్రజలు సమాధానం చెబుతారు. మీ అవినీతిని ప్రశ్నిస్తూ నిర్మాణాత్మక విమర్శ చేసినందుకు ట్విట్టర్‌లో నాలుగు సంవత్సరాల క్రితం నన్ను బ్లాక్ చేశారు. ఈ అవినీతి, అహంకారం, అసమర్థతే మిమ్మల్ని మీ ప్రియ మిత్రులు జగన్ కేతిరెడ్డిలను ఓడించాయి. ఒకే జాతి పక్షులు ఒకరికొకరు 'సర్టిఫికేట్' లు ఇచ్చుకుంటూ



ఓదార్చుకోండి”అని మంత్రి సత్యకుమార్ యాదవ్ మాజీ మంత్రి కేటీఆర్‌కు ఎక్స్‌లో కౌంటర్ ఇచ్చారు.

## కేతిరెడ్డి ఉండేది సోషల్‌మీడియాలోనే..

కాగా కేటీఆర్ వ్యాఖ్యలపై ఒక్క ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే –మంత్రి సత్యకుమార్ మాత్రమే కాదు.. నియోజకవర్గ ప్రజలు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కేతిరెడ్డి నిజంగా ప్రజల్లో నిరంతరం ఉండేట్టయితే ఆయన ఎందుకు ఓడి పోతారు? బహుశా కేటీఆర్.. కేతిరెడ్డి 'గుడ్‌మార్నింగ్ ధర్మ వరం' వీడియోలు ఫాలో అయి అలా చెప్పారేమో? ఆయన యాక్టివ్‌గా ఉండేది ప్రజల్లో కాదు. సోషల్‌మీడియాలో. అదంతా డైలీ సీరియల్. కేతిరెడ్డి యాక్టింగ్ ముందు సినిమా యాక్టర్లు కూడా పనికిరారు. తెలంగాణలో కేసీఆర్ ఎంత అభివృద్ధి చేశారో, మా ధర్మవరంలో కేతిరెడ్డి కూడా అంతే అభివృద్ధి చేశారని ధర్మవరం ప్రజలు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. సోషల్‌మీడియాను నమ్ముకుంటే మీకు, కేతిరెడ్డిలాగే పరాజయం తప్పదని అదే సోషల్‌మీడియా వేదికగా హెచ్చరిస్తున్నారు.

# మైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఆస్ట్రేలియాలోని మోనాష్ యూనివర్సిటీ – ఐఐటీ హైదరాబాద్ ఐఐటీ సహకారంతో మైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సమాకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఐఐటీ హైదరాబాద్ కు చెందిన ప్రొఫెసర్ మూర్తి, ఆస్ట్రేలియా మెల్ బోర్న్ లో మోనాష్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎలిశెట్టి మోహన్ లు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా బ్యాటరీలలో వినియోగించే లిథియం వంటి క్రిటికల్ మినరల్స్ ఉత్పాదన భారత్ లో ఆసించిన మేర జరగడం లేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆత్మనిర్భర్ భారత్ కింద కూడా క్రిటికల్ మినినరల్స్ ఉత్పాదన అనుకున్నంత స్థాయిలో లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు , ఇరువురు ప్రొఫెసర్లు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రిటికల్ మినరల్స్ ఉత్పాదనకు పథకాలు అమలు చేస్తే.. దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

క్రిటికల్ మినరల్స్ కు సంబంధించి హైదరాబాద్ ఐఐటీ – ఆస్ట్రేలియాకు చెందిన మోనాష్ యూనివర్సిటీ భాగస్వాములుగా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రికి వారు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఈ క్రిటికల్ మినరల్స్ లో కలిసి ముందుకు వెళ్లాలని వారు కోరారు.

అంతేకాక సింగరేణిలోని ఓపెన్ కాస్ట్, అండర్ కాస్ట్ బావుల వద్ద విద్యుత్ ను నిలువ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. ఇందుకు సింగరేణినుంచి పూర్తి సహాకారం కావాలని కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన పంపులను ఉపయోగించి పగటిపూట విద్యుత్ వినియోగం అధికంగా ఉన్న సమయాల్లో రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్ ఉత్పాదన చేయవచ్చని.. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారత



తగ్గుతుందని వివరించారు.

ఇదిలా ఉండగా.. కొత్తగా ఏర్పాటుకానున్న స్కిల్ యూనివర్సిటీతో ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యం అయ్యేందుకు ఆసక్తి చూపుతోందని ఉప ముఖ్యమంత్రికి ప్రొఫెసర్ మూర్తి చెప్పారు.

చివరగా మోనాష్ యూనివర్సిటీ–ఐఐటీ హైదరాబాద్ ఐఐటీ సహమాకారంతో మైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని వారు కోరారు. సమావేశంలో వారు చెప్పిన పలు అంశాలకు.. ఉప ముఖ్య మంత్రి స్పందిస్తూ.. రాష్ట్రానికి మేలు చేసే ఏ అంశానికైనా ప్రభుత్వం తన మద్దతును ఇస్తుందని చెప్పారు..

# రేవంత్ ఓ శాడిస్టు

11 వేలతో మెగా డీఎస్సీ ఎట్లా అవుతుంది?

రాహుల్ గాంధీని అశోక్ నగర్ వద్దకు తీసుకురాలేదా.?

రాహుల్ దీక్ష చేసి చనిపోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారా?

నీట్ కోసం రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ దీక్షకు కూర్చోవాలి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ , రాకేష్ కుమార్, పల్లా ప్రవీణ్, కడారి స్వామి, పడాల సతీష్

హైదరాబాద్, మహానాడు:

నిరుద్యోగులకు మద్దతుగా బిఆర్ఎస్వీ మద్దతు ఇచ్చింది. డీఎస్సీని వాయిదా వేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు అడుగుపెట్టలేదు. రేవంత్ రెడ్డి పాలనలో ఓయూలో పోలీసులు దమనకాండను సృష్టించారు.

సిలబస్ మారడంతో డీఎస్సీ ని రద్దు చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. 11 వేలతో మెగా డీఎస్సీ ఎట్లా అవుతుంది? కనీసం 20 వేల ఉద్యోగాలతో డీఎస్సిని నిర్వహించాలి నిరుద్యోగులను పోలీసులు చిత్రహింసలు పెట్టారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే అన్ని ఉద్యోగాలను అమ్ముకున్నారు. తెలంగాణలో వసూలు చేయాలి. ఢిల్లీకి కప్పం కట్టాలి నిరుద్యోగులను అవమానించే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు.

నిరుద్యోగుల కోసం రాహుల్ గాంధీని అశోక్ నగర్ వద్దకు తీసుకురాలేదా.?

కేటీఆర్,హరీష్ రావు దీక్ష చేసి చనిపోవాలని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కేటీఆర్,హరీష్ రావు తెలంగాణ కోసం దీక్ష చేసినప్పుడు రేవంత్ రెడ్డి సమైక్యాంధ్రకు మద్దతుగా టీడీపీలో వున్నారు. నీట్వి ద్యార్థుల కోసం రాహుల్ గాంధీ పార్లమెంటులో మాట్లాడలేదా.? రాహుల్ గాంధీ దీక్ష చేసి చనిపోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారా.?

కోదండరాం ఎక్కడికి వెళ్లారు...?ఎమ్మెల్సీ పదవి కోసం నోరు విప్పడం లేదు.. సీఎం బిజీగా ఉన్నారని కోదండరాం అంటున్నారు. రేవంత్ రెడ్డి కి ఢిల్లీ పెద్దలు టైం ఇవ్వక పోవడంతో అసహనంలో ఉన్నారు. మనుషులు చని పోవాలని కోరుకునే రెవంత్ లాంటి సీఎం, దేశంలో మరెవ్వరూ లేరు.

రేవంత్ ఓ శాడిస్టు లా వ్యవహరిస్తున్నారు మూడు రాష్ట్రాల ఎన్నికల కోసం తెలంగాణ నుండి ఢిల్లీకి కప్పం పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారు.

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేరు. పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు డబ్బులు వస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నారు. కోచింగ్ సెంటర్ నడిపిన రియాజ్‌కు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ఎలా ఇచ్చారు. గ్రూప్ 1కు 1:100 నిష్పత్తిలో పిలవాలని అసెంబ్లీలో భట్టి మాట్లాడలేదా...?

భట్టి ,రేవంత్ ముక్కు నేలకు రాసి, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి.. పచ్చ కామెర్లు ఉన్నోడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది .ఈ మధ్య పచ్చ నేతతో కలిసిన తర్వాత రేవంత్ పచ్చ కామెర్లు ముదిరాయి. అధికారం లోకి రాగానే లంకె బిందెల కోసం వెతికారు .ప్రభుత్వం దగ్గర లంకె బిందెలు ఉంటాయా? పొరపాటున ప్రజలు రేవంత్ రెడ్డికి అవకాశం ఇచ్చారు.

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 11, జులై 2024




## 'కన్నప్ప'.. తిన్నడు ఉపయోగించే విల్లు విశేషాలివే...

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' మీదున్న అంచనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కన్నప్ప టీజర్ అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక తాజాగా విష్ణు తన కన్నప్ప సినిమాలో భాగంగా వాడిన విల్లు విశిష్టతను గురించి చెప్పుకొచ్చారు. 'కన్నప్ప'లో తిన్నడు వాడిన విల్లు కేవలం ఆయుధం మాత్రమే కాదు. ఆ ధనస్సు ధైర్యానికి సూచిక. తండ్రీకొడుకుల మధ్య బంధానికి సూచికగా నిలుస్తుంది. కన్నప్ప తండ్రి నాధనాథ తన చేతుల్తో తయారు చేసిన ఆ విల్లు కుటుంబ వారసత్వంగా మారింది. ఆ విల్లుతో కన్నప్ప యుద్ధభూమిలో అసమానమైన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తారు. కేవలం ఐదేళ్ల వయసున్న కన్నప్ప అనే యువకుడు ఓసారి అడవిలో క్రూరమైన పులిని ఎదుర్కొంటాడు. ఒక సాధారణ కర్రతో పోరాటం చేసి ఆ పులి నుంచి తప్పించుకుంటాడు. అంత చిన్న వయసులో తన కొడుకు ధైర్య సాహసాల్ని చూసి నాధనాథుడు మురిసిపోతాడు. కన్నప్ప శౌర్యానికి ప్రతీకగా ప్రత్యేకమైన విల్లును తయారు చేస్తాడు. ఆ పులి ఎముకలు, దంతాలతో చేసిన ఆ విల్లు బలానికి, ధైర్య సాహసాలకి ప్రతీకగా నిలుస్తుంది. ఆ విల్లుని రెండుగా విరిస్తే యుద్ధంలో పోరాడేందుకు కత్తుల్లానూ ఉపయోగపడేలా రూపొందించారు. విష్ణు చెప్పిన కథను శ్రద్ధగా విన్న న్యూజిలాండ్‌లోని చిత్ర కళా దర్శకుడు క్రిస్ ప్రత్యేకమైన విల్లుని తయారు చేశారు. కన్నప్ప సినిమా విజన్‌కు అనుగుణంగా, విష్ణు మంచు అంచనాలకు తగ్గట్టుగా ఆ ధనస్సుని రూపొందించాడు. ఈ విల్లుతోనే న్యూజిలాండ్‌లో రెండు నెలల పాటు చిత్రీకరించారు.

## 'మిస్టర్ బచ్చన్' ఫస్ట్ సింగిల్

డైరెక్టర్ హరీష్ శంకర్‌కు మ్యూజిక్‌లో మంచి టేస్ట్ వుంది, ఆయన సినిమాలు థియేటర్లలో విడుదలకు ముందే మ్యూజికల్‌గా హిట్ అయ్యాయి. మాస్ మహారాజా రవితేజతో ప్రస్తుతం హరీష్ శంకర్ చేస్తున్న 'మిస్టర్ బచ్చన్' కూడా డిఫరెంట్ జానర్‌లతో కూడిన ఆల్బమ్. ప్రోమోతో ఆదరగొట్టిన తర్వాత, మేకర్స్ ఫస్ట్ సింగిల్- సితార్ లిరికల్ వీడియోని రిలీజ్ చేశారు. సుబ్రమణ్యం ఫర్ సేల్, గద్దలకొండ గణేష్ తర్వాత మిక్కీ జె మేయర్ మళ్లీ హరీష్ శంకర్‌తో జతకట్టారు. ఈ పాట సితార్ సౌండ్స్‌తో ప్రారంభమవుతుంది, ఇది మ్యాజిక్ బీట్‌లతో కూడిన కంప్లీట్ క్లాసికల్ నెంబర్. కెవ్వు కేక, అస్మైక యోగ అనే రెండు చార్ట్‌బస్టర్‌ల తర్వాత, హరీష్ , లిరిక్ రైటర్ సాహితీ రీయూనిట్‌లో వచ్చిన ఈ పాట మెస్మరైజింగ్ లిరిక్స్ తో ఆకట్టుకుంది. ట్రాక్‌కి అందించిన పదాలు జెమ్స్, సాకేత్ కొమండూరి, సమీర భరద్వాజ్ వోకల్స్ అద్భుతంగా వున్నాయి. అలాగే, చారులత మణి క్లాసిక్ రాగం ట్రూలీ క్లాసికల్. బ్యాక్ పాకెట్, హిప్ మూవ్‌లు ఎలిగెంట్‌గా వున్నాయి. రవితేజ స్టైలిష్ ఎటైర్‌లో యంగ్ అండ్ డాషింగ్‌గా కనిపించారు. భాగ్యశ్రీ బోర్స్ గ్లామరస్ దివాలా ఆకట్టుకుంది. వీరిద్దరూ ఆకట్టుకునే కెమిస్ట్రీని పంచుకున్నారు. రవితేజ డ్యాన్స్ మూమెంట్స్ ఎక్స్ లెంట్ గా వుండగా భాగ్యశ్రీ తన ఎలిగెంట్ మూమెంట్స్ తో మెస్మరైజ్ చేసింది. శేఖర్ మాస్టర్



తన అద్భుతమైన కొరియోగ్రఫీతో విజువల్స్‌కి మరింత ఎలిగెన్స్ తీసుకొచ్చారు. అయాంకా బోస్ విజువల్స్ చాలా ఎనర్జిటిక్ అండ్ బ్యూతీఫుల్‌గా వున్నాయి. కాశ్మీర్ లోయలోని ఎక్సోటిక్ లొకేషన్లను చాలా ఆకర్షణీయంగా చూపించారు.



## కింగ్ చేతుల మీదుగా 'బహిష్కరణ' ట్రైలర్ విడుదల..

యాభైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో జీ 5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. ముఖేష్ ప్రజాపతి ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ జూలై 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను టాలీవుడ్ కింగ్ నాగార్జున విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. మంచోడు చేసే తప్పేంటో తెలుసా.. చెడ్డోడి చరిత్ర గురించి తెలుసుకోవటం అనే డైలాగ్‌తో ప్రారంభమైంది. ఓ వైపు పచ్చటి పల్లెటూరు, అక్కడ అంజలి, శ్రీతేజ్, అనన్య నాగళ్ల పాత్రల మధ్య సన్నివేశాలను అందంగా చూపిస్తూనే, పల్లెటూరులో ఊరి పెద్ద, అతని మనుషులు చేసే దురాగతాలను చూపించారు.. అలాంటి పల్లెటూర్లోకి పుష్ప అనే అమ్మాయి వస్తుంది. ఆమె వచ్చిన తర్వాత అక్కడి పరిస్థితులు మారుతాయి. ఇంతకీ పుష్ప అక్కడికెందుకు వచ్చింది.. ఊరి పెద్దతో ఆమెకున్న రిలేషన్ ఏంటి? అమ్మాయిలను ఆటవస్తువులుగా చూసింది ఎవరు? ఇలాంటి ఎన్నెన్నో ప్రశ్నలకు సమాధానం బహిష్కరణ సిరీస్. అంజలి పాత్రను గమనిస్తే.. ఓ వైపు ప్రేమ కురిపిస్తూనే మరో వైపు ఆగ్రహావేశంతో ఊగిపోయే ఆమె పాత్రను చూస్తుంటే ఆమె పోషించిన పాత్రలోని భావోద్వేగాలు ఎంత లోతుల్లో ఉన్నాయో అర్థమవుతుంది. శ్రీతేజ్, అనన్య నాగళ్ల పాత్రలతో పాటు ఊరి పెద్ద పాత్రలో రవీంద్రన్ విజయ్‌ను చూడొచ్చు. ప్రశాంతంగా ఉండే ఆ పల్లెటూరుకి అమ్మాయి ఎందుకు వచ్చింది.



## "తంగలాన్" ట్రైలర్ రిలీజ్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. "తంగలాన్" సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "తంగలాన్" ట్రైలర్ రిలీజ్ చేశారు. "తంగలాన్" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - బ్రిటీష్ పాలనా కాలంలో కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో బంగారం కోసం వేట మొదలుపెడతారు బ్రిటీష్ అధికారులు. స్థానిక తెగల వారిని బంగారం వెలికి తీసేందుకు పనిలో పెట్టుకుంటారు. ఒక తెగ నాయకుడిగా విక్రమ్ ను చూపించారు. ఈ బంగారం వేటలో రెండు తెగల మధ్య పోరు మొదలవుతుంది. తన వారిని కాపాడుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనకడుగు వేయని నాయకుడిగా విక్రమ్ చూపించిన భావోద్వేగాలు ఆకట్టుకుంటున్నాయి. విక్రమ్ ఈ పాత్ర కోసం మారిపోయిన తీరు కూడా ఆశ్చర్యపరుస్తోంది. ట్రైలర్ లో విల్లు, బరిసెలు, ఈటెలతో చేసిన యాక్షన్ సీక్వెన్సులు హైలైట్ గా నిలుస్తున్నాయి. విక్రమ్ బ్లాక్ పాంథర్ తో చేసిన ఫైట్స్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే "తంగలాన్" సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

## 'విరాజి' ఫస్ట్ లుక్

మహా మూవీస్ మరియు ఎమ్ 3 మీడియా బ్యానర్ పై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం "విరాజి". ఈ చిత్రం యొక్క ఫస్ట్ లుక్ మరియు టీజర్ ను బ్లాక్ బస్టర్ బేబీ చిత్ర దర్శకుడు సాయి రాజేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయి రాజేష్ గారు మాట్లాడుతూ "ఇప్పుడే విరాజి టీజర్ చూసాను, చాలా బాగుంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.

వరుణ్ సందేశ్ లుక్ అదిరిపోయింది. క్యారెక్టర్ కోసం అంత అంకిత భావంతో పని చేస్తున్న వరుణ్ సందేశ్ కి కంగ్రాట్స్. ప్రమోషన్ లో కూడా తన క్యారెక్టర్ గెట్ అప్‌లో పర్మనెంట్ హెయిర్ కలర్ లో ఉండటం చాలా అరుదు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలి. అలాగే దర్శకుడు ఆద్యంత్ హర్ష మా నెల్లూరు వాడు కావడం చాలా సంతోషం. మైత్రి మూవీ మేకర్స్ వాళ్ళు ఈ చిత్రాన్ని విడుదల చేయడం చాలా సంతోషం.

ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల అవుతుంది, నిర్మాత మహేంద్ర గారికి ఈ చిత్రం




మంచి విజయం సాధించాలి" అని తెలిపారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ "ఈరోజు మా విరాజి చిత్రం ఫస్ట్ లుక్ మరియు టీజర్‌ను బేబీ దర్శకుడు సాయి రాజేష్ విడుదల చేయడం చాలా సంతోషం. ఈ చిత్రం నాకు చాలా స్పెషల్. సినిమా చాలా బాగా వచ్చింది, ఆగస్టు 2న విడుదల అవుతుంది.

## 'ద బర్త్‌డే బాయ్' ట్రైలర్

కంటెంట్ ఈజ్ కింగ్ అని ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు నిరూపించాయి. కథ, కథనాలు బాగుంటే కొత్త నటీనటుల సినిమాలు అయినా మన తెలుగు ప్రేక్షకులు సూపర్‌హిట్ చేస్తారు. ఆ కోవలోనే స్ట్రాంగ్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'ద బర్త్‌డే బాయ్'. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు.



ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. జూలై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌కు, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల వేడుక బుధవారం హైదరాబాద్‌లో వినూత్నంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫేం రోహిణి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాటాడుతూ యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్ర కథ రాసుకున్నాను. నా జీవితంలో తొమ్మిది సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటనకు కథ రూపం ఇది. ఈ సినిమా నచ్చితే ఇద్దరికి చెప్పండి. నచ్చకపోతే పది మందికి చెప్పండి. నా అసలు పేరును, నా ఫేస్‌ను సినిమా విడుదలైన తరువాత రివీల్ చేస్తాను. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. నిర్మాత ఐ.భరత్ మాట్లాడుతూ ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం కొత్తగా వుంటుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం.

## 'ఆల్ఫా' షూటింగ్‌లో ఆలియాభట్

బాలీవుడ్ లేడీ సూపర్‌స్టార్ ఆలియాభట్ యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ ఫిల్మ్ 'ఆల్ఫా'కోసం షూటింగ్ మొదలుపెట్టారు. అత్యంత భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది ఆల్ఫా సినిమా. యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఇటీవల గ్రాండ్‌గా అనౌన్స్ అయిన ఈ సినిమా సెట్స్ కి హాజరయ్యారు నటి ఆలియా భట్. ఇప్పుడు వైరల్ అవుతున్నది 'ఆల్ఫా'లో ఆలియా అసలైన లుక్ కాదు. సినిమాలో ఆమె లుక్ ఎవరి ఊహలకూ అందనంత గొప్పగా ఉంటుంది. ఆమె సెట్స్ లోకి ఎంటర్ అవుతున్నప్పుడు క్లిక్‌మనిపించిన లుక్కే వైరల్ అవుతోంది. అసలు ఆల్ఫా సెట్స్ నుంచి లుక్ లీక్ అయ్యే ఛాన్సే లేదు. సెట్‌కి అంతగా భద్రతను కల్పించింది యూనిట్. ఫస్ట్ ఫీమేల్ లీడ్ యష్‌రాజ్ స్పై యూనివర్స్‌గా తెరకెక్కు తోంది 'ఆల్ఫా'. ఇందులో ఆలియా సూపర్ ఏజెంట్‌గా నటిస్తారు. శివ రవైల్ ఈ సిని మాకు దర్శకత్వం వహిస్తున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్‌లో ఇంతకు ముందు ప్రపంచ ప్రఖ్యాత ప్రాజెక్ట్ 'ది రైల్వే మెన్'కు డైరక్ట్ చేసిన ఘనత శివ రవైల్‌ది. భోపాల్ గ్యాస్ ట్రాజెడీ ఆధారంగా తెరకెక్కిన ఆ ప్రాజెక్ట్ గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటుంటారు ఆడియన్స్. యష్‌రాజ్ స్పై వర్స్ గురించి చెప్పుకోవాలంటే ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్3 సినిమాలను ప్రస్తావించకుండా ఉండలేం.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144